


19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 8 డిసెంబర్ 2025 పేజీలు 12


# బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా

## ప్రజలకు ఇచ్చిన 6 వాగ్దాలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ప్రజా పాలన పేరుకే..... నియంతృత్వ ధోరణిలో కాంగ్రెస్ పాలన సాగుతుంది




మాదాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణలో రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వంచక పాలనకు నిరసనగా, ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ,రవి కుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఒక్కటీ అమలు కాలేదని, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు అన్ని వర్గాలు మోసపోయాయని విమర్శించారు. 5 లక్షల కోట్ల విలువైన భూ కుంభకోణానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుంది, నగర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు హామీలు, దళితులకు వాగ్దానాలు%ఖశ్రీశ్రీ% అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్, తెలంగాణ ప్రజలు త్వరలోనే ఈ మోసపూరిత పాలనకు గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# నియమ నిష్ఠలతో అయ్యప్ప దీక్షలు ఆచరిస్తారు

## ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:భక్తులు అయ్యప్ప మాల ధారణ చేసి నియమ నిష్ఠలతో దీక్షను ఆచరిస్తారని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సనత్ నగర్ డివిజన్ లోని దాసారం బస్తీలో అయ్యప్ప పడి పూజను ఆదివారం నిర్వహించారు. బస్తీ వాసులు శ్రీనివాస్, కృష్ణ, నవీన్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన పడి పూజకు ఎమ్మెల్యే ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. స్వామి వారి పూజలో పాల్గొన్నారు. పూజ అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి కాలంలో కూడా ఎంతో కఠినమైన దీక్షను భక్తి శ్రద్ధలతో ఆచరించడం గొప్ప విషయం అన్నారు. తద్వారా ఆధ్యాత్మిక ఫలితంతో పాటు మానసిక ప్రశాంతత, భౌతిక విషయాలపై నియంత్రణ అలవడతాయి అన్నారు. స్వాములందరూ దైవ నామ స్మరణలో లీనమై భగవంతుడి పట్ల సమర్పణ భావంతో దీక్షను పూర్తి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్ నగర్,అమీర్ పేట డివిజన్ల బిఆర్ఎస్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి,హన్మంత రావు, నాయకులు అశోక్ యాదవ్, కరుణాకర్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,పుట్టల శేఖర్, బాలరాజ్,కూతురు నరసింహ,బలరాం, గుడిగే శ్రీనివాస్ యాదవ్, ఆకుల రాజు తదితరులున్నారు.

## భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను

# పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

### ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః భారత్ ఫ్యూచర్ సిటీలో చేపడుతున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను ఆదివారం రాష్ట్ర బి.సి. సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించి, అక్కడ చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ప్రధానంగా అక్కడ చేపడుతున్న డిజిటల్ టన్నెల్,సెషన్ హాల్లనుకూడా రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్టీసిలో మొదటితరంకు చెందిన అప్పటి ఎర్ర బస్సులైన అల్బీన్ నుంచి ఎలక్ట్రిక్ బస్సువరకు ఆర్టీసివారు ఏర్పాటు మిగతా 2లో

# ఠాగూర్ అనుకూల్ చంద్ర కారణ జన్ముడు!

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఆధ్యాత్మిక గురువు ఠాగూర్ అనుకూల్ చంద్ర వర్యులు కారణ జన్ముడని సత్సంగ్ విహార్ ను గొ ప్ప సేవా వ్యవస్థగా గురువు ఠాగూర్ తీర్చి దిద్దారని జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. సత్సంగ్ విహార్ నగర కమిటీ అధ్వర్యంలో కృప - సరజ్ఞాని మహెూత్సవం ఎన్ టీ ఆర్ స్టేడియంలో వైభవంగా జరిగింది. బెంగాల్ కు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జై గురు - అంటూ భక్తులు తమ ఆరాధన వ్యక్తం చేశారు. భారతీయ తాత్వికతను ఆద్యాత్మిక మార్గాన్ని ప్రపంచానికి ఈ గురువు పరిచయం చేశారని గవర్నర్ వేడుకలను ప్రారంభించి ప్రసంగించారు. చెప్పింది ఆచరణలో చూపాడమేగాక గొప్ప సేవా మార్గాన్ని టాగూర్ చూపారని అన్నారు గవర్నర్. గురువు138వ వార్షికోత్సవం సత్సంగ్ విహార్( హైదరాబాద్) 15వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. సెంట్రల్ యూనివర్సిటీ వీసీ ప్రొ. బి.జగదీశ్వర్ రావు ,డా. కేజే రెడ్డి(అపోలో) ఈ వేడుకలో పాల్గొన్నారు. నడక ఆద్యాత్మికత ధ్యానమ్ గొప్ప ఆరోగ్య సూత్రాలని డా. కేజే రెడ్డి పేర్కొన్నారు. ఈ వేడుకలను సత్సం గ్ విహార్ సెక్రటరీ ఏ.గిద్వాని సమన్వయం చేశారు.

# అంగరంగ వైభవంగా కొనసాగిన ఏ.ఐ.ఏ.డి.సోసైటీ 14వ డాక్టర్ ఫెలోషిప్స్ కాన్వొకేషన్ కార్యక్రమం






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఏ.ఐ.ఏ.డి.సోసైటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం చంపాపేట్‌లోని సామ సరస్వతి కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఏ.ఐ.ఏ.డి.సోసైటీ 14వ డాక్టర్ ఫెలోషిప్స్ కాన్వొకేషన్ కార్యక్రమం ఎంతో కన్నుల పండువగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సుమారు 800 మందికిపైగా వైద్యులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఫెలోషిప్స్ కాన్వొకేషన్ కార్యక్రమానికి ఏ.ఐ.ఏ.డి సోసైటీ అధ్యక్షులు డా. సునీల్ కొతవార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా. సునీల్ కోతవార్ మాట్లాడుతూ ఈ ఫెలోషిప్‌లు తమ ఏరియా డెంటల్ చారిటబుల్ హాస్పిటల్స్ ,హైదరాబా ద్‌లో ప్రజలకు అందిస్తున్న నిరంతర,నిబద్ధమైన సేవలకు గుర్తిపుగా ప్రధానం చేస్తున్నామన్నారు. డెంటల్ ఇంప్లాంటాలజీ, రిస్టోరేటివ్ డెంటిస్ట్రీ,క్లినికల్ ఆర్థోడాంటిక్స్‌వంటి పలు ప్రత్యేక విభాగాల్లో వైద్యులు అందించిన చికిత్స రకం,అనుభవం,ప్రత్యేక నైపుణ్యాల ఆధారంగా ఈ ఫెలో షిప్‌లను ప్రధానం చేయబడిం దన్నారు. తమ వైద్యుల సేవలవల్ల పేదలు అవశ్యకత కలిగిన రోగులు ఎంతో ప్రయోజనం పొందుతున్నారని, వాస్తవానికి డెంటల్ ఇంప్లాంట్‌ల చికిత్సలు తమ ఆసుపత్రిలో చాలా తక్కువ ఖర్చుతో అందుబా టులోకి తీసుకువచ్చామన్నారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. సి. రోహి న్‌రెడ్డి ప్రసంగిస్తూ యువ దంత వైద్యులు దంత వ్యాధితో బాధపడుతున్న రోగులకు అందిస్తున్న సేవలు ఎంతో అమోఘమని,వారి సేవలు నిరంతరం పేద ప్రజలకు మరింత అందుబాటులో ఉండేలా కృషి చేయాలన్నారు. నూతన టెక్నాలజీ ఉన్నతీకర ణలను




తెలుసుకుని,క్లినికల్ నైపుణ్యాలను నిరంతరం పెంచుకోవాలన్నారు. వచ్చే వారం హైదరాబాద్‌లో జరుగనున్న గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమం గురించి వివరించి, ఫ్యూచర్ సిటీనికూడ సందర్శించి,భవిష్యత్ వృత్తులపై,జీవన విధానాలపై సమగ్ర అవగాహన పెంచుకోడానికి ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ ఫెల్లోషిప్స్ కాన్వోకేషన్ కార్యక్రమంలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. రమేష్‌రెడ్డి,ఐ.డి.ఏ. దక్కన్ మాజీ అధ్యక్షులు డా.బి. సునీల్‌కుమార్,డా. సంజయ్ న్యామాటి, డా. విశ్వనాథ్ హిరేమత్‌తోపాటు పలువురు ఇతర సీనియర్ దంత వైద్యులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరగా ఏరియా డెంటల్ ఆసుపత్రి డైరెక్టర్ డా. శ్రీదేవి కొతవార్,కార్యక్రమానికి విచ్చేసిన వారందరికి ప్రత్యేకంగా అభివందనలు తెలిపి,వందన సమర్పణ గావించారు.

# భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**మొదటి పేజీ తరువాయి :**

చేసిన ఆర్టీసి ప్రదర్శనను సందర్శించి, ప్రదర్శనలో ఉంచిన ఏర్ర బస్సును,ఏలక్ట్రిక్ బస్సులను ఎంతో ఆసక్తిగా తిలకించడమేగాక, బస్సులో ఏక్కి కూర్చొని,ఆర్టీసి అధికారులతో ముచ్చటించారు. అంతేగాక ఈ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు మహిళా స్టాళ్ళనుకూడా ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్‌ద్వారా హైదరాబాద్ బ్రాండ్, ప్రపంచ దేశాలు హైదరాబాద్‌వైపు చూస్తున్నాయని,ఇది మన రాష్ట్ర ప్రభుత్వం సాధిస్తున్న ఘనత అని ఆయన చెప్పారు.

# పేదలకు ఉచిత దుప్పట్లు పంపిణీ




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ అస్మత్ పెట్ మోడల్ మార్కెట్ సమీపంలో కింగ్ ఆఫ్ కింగ్స్ మినిస్ట్రీ ఫౌండర్ అధ్యక్షులు డాక్టర్ అందే సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు ఉచిత దుప్పట్లు, బియ్యము 200 మందికి పంపిణీ, భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గొంగల సునీల్ అశోక్ సింగర్స్ పాటలతో ఉర్రూతలూగించారు. కింగ్ ఆఫ్ కింగ్స్ మినిస్ట్రీ ఫౌండర్ అధ్యక్షులు డాక్టర్ అందే సుధాకర్, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి కేక్ కట్ చేసి అంధులకు వికలాంగులకు 200 మందికి దుప్పట్లు బియ్యము కార్పొరేటర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విలేకరులను వెంకటన్న రమేష్ ముదిరాజ్, మధు, రమేష్, వెంకటేష్ శాలువాతో సన్మానించారు.

# పోటీలో సత్తా చాటిన హనుమాన్ వ్యాయామశాల యువకులు

## అభినందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

అమీర్ పేట,మేజర్ న్యూస్:ఇటీవల జరిగిన కుస్తీ పోటీల్లో బల్కంపేటలోని శ్రీ హనుమాన్ వ్యాయామశాలకు చెందిన యువకులు ప్రతిభను చాటారు.జియాగూడలో గత నెల జరిగిన రెజ్లింగ్ పోటీల్లో మణికంఠ 75 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్, బన్నీ 70 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్, పవర్ లిఫ్టింగ్ లో శ్రావణ్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించారని నిర్వాహకుడు రాజు తెలిపారు.ఈ మేరకు వారితో వెళ్ళి మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించి సత్కరించారు.అనంతరం మాట్లాడుతూ కుస్తీ పోటీలు కేవలం దేహదారుఢ్యానికి మాత్రమే కాదు శరీరం, మనసు పై నియంత్రణ కూడా నేర్పిస్తాయి అన్నారు.బలానికి వ్యూహం తోడైతే పోటీ రసవత్తరంగా మారుతుంది అన్నారు.అందుకు ఏ పైత్రా ఎలా ఎప్పుడు వాడలో తెలియాలి అన్నారు.అలా బలానికి బుద్ధి తోడు అయినప్పుడు విజయం వస్తుంది అన్నారు.పోటీల కోసమే కాకుండా మానసిక,శారీరక ఆరోగ్యం కోసం కూడా వ్యాయామం చేయాలని ఎమ్మెల్యే అభిప్రాయ పడ్డారు.క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో




రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ కార్పొరేటర్ నామం శేషుకుమారి, బిఆర్ఎస్ అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు హన్మంత రావు,నాయకులు కూతురు నరసింహ, బలరాం,వనం శ్రీనివాస్, హరి సింగ్ తదితరులున్నారు.

# రాయదుర్గం దర్గాలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు



## పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : రాయదుర్గం దర్గాలో నిర్వహించిన ఉర్స్ ఉత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముస్లిం సోదరులు ఎంతో శ్రద్ధగా నిర్వహించిన ఉర్స్ ఉత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. దర్గాలో ప్రార్థనలు చేసి, దట్టి కప్పి, నాట్ చేసి, అందరి కోసం శాంతి%– %సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని కోరుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉత్సవ వేడుకల్లో ముస్లిం సోదరులు,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ముదిరాజ్, జగదీష్, సలావుద్దీన్, అబీబ్, అంజాద్, ఇమ్రాన్, జకీర్‌తో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శిల్పారామంలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. చిన్మయి నృత్యాలయం నాట్య గురువు శ్రీదేవి ముంగర శిష్యులు హరిణి, తన్వి, అనూష, శ్రేష్ఠ, అభినయ, జాన్వీ అందంగా నృత్యాలు ప్రదర్శించి అలరించారు. గణపతి తాళం, గురు అష్టకం, మూకాంబిక అష్టకం, అయిగిరి నందిని, చరిష్ణు, దేవా దేవం భజే వంటి అంశాలతో వారి ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.



# ఉచిత రక్తదానం సేవలు, సిపిఆర్‌పై అవగాహన

హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ కాస్మోపాలిటన్ కాలనీ పార్కు ప్రాంగణంలో కామినేని హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేశారు. అదేవిధంగా సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రోగ్రాంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమం నిర్వహణపై సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, పి ఆర్ ఓ సత్యనారాయణ, బ్లడ్ బ్యాంక్ హెచ్ ఓ డి వివేకానంద, పునీత్, తల సేమియా కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.





సూర్య
www.suryaa.com



# మధుమేహుల్లో కాళ్ల సంరక్షణపై అవగాహనకు వాకథాన్

**- 15-25% మందికి కాళ్లలో పుళ్లు ఏర్పడే ప్రమాదం**

**- వాకథాన్‌లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపు**




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మన దేశం మధుమేహ రాజధానిగా మారిపోయింది. 2022 నాటి లెక్కల ప్రకారం ప్రపంచంలో మధుమేహ బాధితులు అత్యంత ఎక్కువగా ఉన్నది భారతదేశంలోనే. అయితే, మధుమేహ బాధితులు అన్నింటికంటే ఎక్కువగా దృష్టి పెట్టాల్సింది వాళ్ల కాళ్లమీదేనని పలువురు ప్రముఖులు తెలిపారు. ఈ విషయంపై అవగాహన కల్పించేందుకు నగరంలో ఆదివారం నిర్వహించిన వాకథాన్‌ను మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ రమేష్ గోరంట్ల, టాలీవుడ్ నటుడు సుశాంత్, కిమ్స్ ఆస్పత్రుల ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు ప్రారంభించారు. మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మాట్లాడుతూ,మధుమేహం అనేది చాలా సాధారణంగా మొదలయ్యే సమస్య. అసలు చాలామందికి అది ఉందన్న విషయమే మొదట్లో తెలియదు. దాన్ని గుర్తించేసరికే చాలా ఆలస్యం అవుతుంది. పైగా మధుమేహం ఉన్నవాళ్లు తమ కళ్లు, కాళ్లు, ఇతర అవయవాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కంటిచూపు తగ్గుతున్నా, కాళ్ల మీద పుళ్లు కనిపించినా, ఏమైనా దెబ్బలు తగిలినా వెంటనే తగిన చికిత్సలు తీసుకోవాలి. వాటిలో నిర్లక్ష్యం చేయడం వల్ల చాలామందికి కాళ్లు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రతిరోజూ తగినంత నడక, యోగా, లేదా మరేదైనా భౌతిక కార్యకలాపాలతో చురుకైన జీవనశైలి గడపాలి. స్మార్ట్ ఫోన్లు, ఇతర గాడ్జెట్ల మీద ఎక్కువగా ఆధారపడితే శారీరక కార్యకలాపాలు తగ్గిపోయి ఇలాంటి సమస్యలన్నీ వస్తాయని తెలిపారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ రమేష్ గోరంట్ల మాట్లాడుతూ, "ఇంతకు ముందు మధుమేహం అంటే 50. 60 ఏళ్లు దాటినవాళ్లకే ఉండేది. కానీ ఇప్పుడు బాగా చిన్నవయసు వాళ్లలో కూడా ఇది ఉంటోంది. పిల్లలు, యువత మామూలుగా ఆటలు ఆడుకుంటూ ఉంటారు . ఆటల్లో దెబ్బలు తగలడం సర్వసాధారణం. అయితే, అలాంటప్పుడు మధుమేహం ఉన్నవాళ్లయితే వాళ్లకు గాయాలు అంత త్వరగా నయం కావు. ఇప్పుడు ఇక్కడున్న వైద్యులు, ఇతర ప్రముఖులు చెప్పేదాన్ని బట్టి చూస్తుంటే ఇలాంటి గాయాల వల్ల కాళ్లు తొలగించాల్సిన పరిస్థితి కూడా ఏర్పడుతుంది. అలా జరగకుండా ఉండాలంటే మధుమేహం ఉన్నవాళ్లు కాళ్ల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. ఎప్పటికప్పుడు మధుమేహం స్థాయి పరీక్షించు కోవడం తో పాటు కీలక అవయవాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి" అని సూచించారు. టాలీవుడ్ నటుడు సుశాంత్ మాట్లాడుతూ,ఇన్నాళ్ళూ కళ్లకు, ఎముకలకు, పొట్టలోని భాగాలకు.. ఇలా రకరకాల వైద్యులు ఉంటారని తెలుసు గానీ, ప్రత్యేకంగా పాదాల కోసం కూడా ఒక ప్రత్యేక వైద్యవిభాగం ఉందన్న విషయం నాలాంటి చాలామందికి తెలియదు. ఇటీవలి కాలంలో చాలామందికి మధుమేహం ఉంటోంది. అందువల్ల ప్రతి ఒక్కళ్లూ కాళ్ల విషయాన్ని సరిగ్గా పట్టించుకోవాలి. ఏమాత్రం తేడా అనిపించినా వెంటనే ఇలాంటి ఫుట్ క్లినిక్‌లకు వచ్చి పరీక్ష చేయించుకోవాలి" అన్నారు. ఈ సందర్భంగా కిమ్స్ ఆస్పత్రుల సీఎండీ, ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు మాట్లాడుతూ, "మధుమేహుల్లో 15-25% మందికి తమ జీవితకాలంలో ఎప్పుడో ఒకప్పుడు కాళ్ల మీద పుళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది. అయితే, మధుమేహ బాధితులకు నరాలు పాడవ్వడం వల్ల ఇలాంటి సాధారణ పుండ్ల వల్ల వాళ్లకు నొప్పి అంతగా తెలియదు. అందువల్ల వాటిని నిర్లక్ష్యం చేస్తారు.

ఈ సందర్భంగా ద ఫుట్ డాక్టర్ ఆస్పత్రిలో డాక్టర్ వూండ్ అనే యాప్‌ను ఆవిష్కరించారు. సురక్షితమైన, పరిశుభ్రమైన డ్రసింగ్‌తో ఇంట్లోనే గాయాలను నయం చేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. నిపుణులైన వైద్యులు దూరంగా ఉండే గాయాలను గమనించి, ఎక్కువగా ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం లేకుండా చేసి అటు ఆర్థికభారం, ఇటు సమయం కూడా ఆదా చేస్తుంది. దీంతోపాటు.. ప్రతి ఒక్కరికీ వాళ్ల పాదాల తీరు, సైజులకు అనుగుణంగా పాదరక్షలు తయారుచేసే ప్రత్యేకమైన మిషన్ ఒకదాన్ని ద ఫుట్ డాక్టర్ ఆస్పత్రిలో ఏర్పాటుచేశారు. దీనివల్ల రోగులు తమ కాళ్ల సమస్యలను త్వరగా గుర్తించడంతో పాటు నూరుశాతం కస్టమైజ్డ్ పాదరక్షలను పొందే అవకాశం ఉంటుంది. దానివల్ల వాళ్ల పాదాలకు సంపూర్ణ రక్షణ, సౌకర్యం లభించి.. కాళ్లు, పాదాలకు గాయాలు కాకుండా ఉంటాయి.

# కృష్ణ గోపాల సేవా సమితి వారిచే

**అనాధాశ్రమంలో అల్పాహారం వితరణ**





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కృష్ణ గోపాల్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆదివారం అనాధాశ్రమంలోని విధ్యార్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్‌కుమార్ అగర్వాల్, వైస్ ప్రసిడెంట్ నరోత్తమ్‌కుమార్‌లు మాట్లాడుతూ సమాజ హితం కోరుతు కృష్ణ గోపాల సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యం ఏదో ఒక చోట అల్పాహారం, అన్నదానం కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో మానసిక సంతృప్తి ఎంతో ఉంటుందని, ఆ ధిశగా సామాజిక సేవకులు, వ్యాపారులు ముందుకు రావాలని వారు కోరారు. పుట్టిన రోజు వేడుకలు, పెళ్లి రోజు వేడుకల పేరుతో హంగు ఆర్భాటం చేయకుండా అనాధలు, వృద్ధులు, పేదలకు తమ వంతు సేవలు అందించాలని వారు కోరారు. కృష్ణ గోపాల సేవా సమితి ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిత్యం జరిపిస్తున్నామని ఈ సందర్భంగా కపిల్‌కుమార్, నరోత్తమ్‌కుమార్‌లు తెలిపారు. కార్యక్రమంలో సునిల్, లోకేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మహాధర్నాకు బిఎన్‌రెడ్డినగర్ నుండి భారీగా తరలిన బిజెపి శ్రేణులు

- అభివృద్ధి చేస్తానన్న కాంగ్రెస్ రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసింది
- ప్రజలను సమస్యల్లోకి నెట్టేసింది : కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రెండేళ్లుగా అమలు కాని హామీల కోసం ప్రజా వంచన కాంగ్రెస్ పాలనను నిరసిస్తు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద చేపట్టిన మహా ధర్నా కార్యక్రమానికి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ నుండి బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. డివిజన్ బిజెపి అధ్యక్షులు విష్ణువర్ధన్‌రావు ఆధ్వర్యంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పార్టీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలు అన్ని ఇప్పటికి కాగితాలపైనే ఉన్నాయన్నారు. ప్రజలకు చూపించిన కలలన్ని మోసపూరిత ప్రచారమేనని, ఇప్పుడు ప్రతి కుటుంబం అనుభవిస్తోందన్నారు. అభివృద్ధి చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసిందని, ప్రజలను సమస్యల్లోకి నెట్టేసిందని విమర్శించారు.

# తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మహా ర్యాలీ

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ల్ ర్యాలీ నిర్వహించారు.లిడ్కాప్ భూముల పరిరక్షణ మరియు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 12వేల కోట్ల బడ్జెట్ కేటాయించి ఛైర్మన్, డైరెక్టర్లను నియమించాలని రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామిజనరల్ సెక్రటరీ మొలుగు రాజు పేర్కొన్నారు. వారి డిమాండ్లు ఇవే....1. గచ్చిబౌలి లోని 43 ఎకరాల లో 18 ఆగస్టు 2025 నాడు గవర్నమెంట్ జీవో పెట్రోల్ బంక్ లకు లీజు 3.21 ఎకరాలను 33 సంవత్సరాల లీజుకు ఇస్తున్నామని జీవో ఇచ్చినారు. దీని వలన మాదిగల కు అన్యాయం జరుగుతుంది. కాబట్టి జీవో వెంటనే రద్దు చేసి 12 ఆగస్టు 2025 నాడు కాంగ్రెస్ ప్రభుత్వం (తెలంగాణ లెదర్ ఇండస్ట్రీ ప్రమోషన్ ఆఫ్ కార్పొరేషన్ లో గల 43 ఎకరాల భూములలో 5.16 ఎకరాలలో యునిట్ మాల్ 50 అంతస్తులలో వాణిజ్య సముదాయాలకు మాల్ నిర్మించబోతున్నామని ప్రకటించారు. కానీ ఎక్కడ యూనిట్ మాల్ సముదాయంలో లెదర్ ఉత్పత్తులకు కొరకు వాణిజ్య సముదాయాన్ని కేటాయిస్తామని చెప్పలేదు. కార్పొరేట్ వాణిజ్య సముదాయాలు ఏర్పాటు ను వెంటనే నిలిపివేయాలని లేదా మాకు 50% వాటా కేటాయించాలనీ కోరుతున్నాం.2. కార్పొరేషన్ గా పునరుద్ధరించి ఛైర్మన్, డైరెక్టర్లను నియమించాలి. 3. కార్పొరేషన్ కు 12 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి మీరు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన రెండు మెగా పార్కులను వెంటనే నిర్మించి రాష్ట్ర వ్యాప్తంగా మిని లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధికి తోడ్పాలి. 4. ప్రస్తుత ఎం డీ . శ్రీ నివాస నాయక్ ని తొలగించి మాదిగ కులానికి చెందిన గ్రూప్ 1 ఆఫీసర్ ను నియమించి పూర్తి స్థాయి స్టాఫ్ ను నియమించాలి.5. మా మాదిగలకు కేటాయించిన లిడ్ కాప్ భూములలో మాదిగల అభివృద్ధి కోసం పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఆర్థిక అభివృద్ధి కోసం




వెంటనే తెలంగాణ లో రెండు మెగా పార్కులను ప్రారంభించి ట్రైనింగ్ చేసిన మాస్టర్స్ కి, ఆర్టిజన్స్ కు నిరుద్యోగ మాదిగ యువతీ, యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలి. భూముల కబ్జా లకు గురికాకుండా హైడ్రా తరహా చట్టం తీసుకురావాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ , మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ కాసీం , డా. ఆరేపల్లి రాజేందర్ , డాక్టర్ రాజమౌళి సివిల్ సర్జన్ పాల్గొంటున్నారు.తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో ఆపరేటివ్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామివైస్ ప్రెసిడెంట్స్ హమీల్పూర్ రవీందర్, చిట్యాల మొగిలి, జన్నె కొండయ్య,జనరల్ సెక్రటరీ మొలుగు రాజు ట్రెజరర్ బెజ్జంకి రాంబాబుజాయింట్ సెక్రటరీ ఓం ప్రకాష్, మడిపల్లి రమేష్, జాన్ దర్శనం, గుమ్మడి సతీష్,దేవర నోమ రాజు. గంగారం శ్యామ్,వివిధ జిల్లాల నుంచి వచ్చిన మాస్టర్స్ అండ్ ట్రైనింగ్ ఆర్టిజన్స్ రామంచ రాజారాం కరీంనగర్, కలవల శంకర్ మందమర్రి, కుమారస్వామి స్టేషన్ ఘన్పూర్, సైదులు, రమేష్ పాల్గొన్నారు.

## కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 8) శంకర్పల్లి మండలంలోని శేరిగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డి ఇంటింటి ప్రచారంలో దూకుడును పెంచారు. ప్రతి ఇంటికి వెళ్లి తమ కత్తెర గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి, తమకు గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL SENIOR CIVIL JUDGE, MEDCHAL - MALKAJGIRI DISTRICT AT :: MALKAJGIRI**
**O.S. No. 840 OF 2025**

BETWEEN:-
**1.Bandaru Samatha** W/o. Late. Bandaru Ramesh Aged about 41 years, Occ:House Wife,
**2. Bandaru Jaya Sai Rama Krishna** S/o. Late.Bandaru Ramesh Aged about 25 years, Occ: Private Employee, Both are R/o. H.No. 9C-11, Jaganadham Nilayam, Padmavathy Colony, Balaji Nagar Road No.21, Korremula Near Pavani Salt Godown, Korremula, Medchal-Malkajgiri Disrtict-500088.
Native of : H.No.8-2-259/1, Sundaraih Nagar, Bandarugudem, Manuguru, Khammam, Telangana-507117.
**....Plaintiffs**

**AND**

1.The Tahsildar Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
2. All Concerned. **...Defendants**

Sir/Madam
Please take a notice that Plaintiffs are filed the above suit for declaring the Plaintiffs are the Legal heirs to succeed the estate of Late. Bandaru Ramesh i.e., All that the Open Plot No.11, in Sy.No.732, 732/Part, 735/B, 735/C & as per HMDA Layout Sy.No.732/P & 735/P, admeasuring 280 Sq. Yds or 234.1 Sq. Mts consisting of entire First Floor and front portion of the Second Floor, situated at Padmavathy Colony, Korremula Village and Gramapanchayath, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, Telangana State. Therefore, all concerned are hereby informed through this notice that to appear before the Hon'ble I Additional Senior Civil Judge, Medchal-Malkajgiri District, AT: Malkajgiri either personally or through an advocate on **23-12-2025 AT 10.30 AM,** if anybody having any objections interest claims to raise before the above-mentioned court failing which the matter will be decided as per law.

**(By Order of the Hon'ble Court)**
**M/s. B.NAVEEN KUMAR**
**Advocate**
O/o. Plot. No. 595A, Eastern Part, First Floor, Weaver's Colony, Bhavana Nagar, Kapra, Medchal-Malkajgiri District-500062. Ph.No. 8978832224.

# చేనేత కారుల కళాత్మక ఉత్పత్తులు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి...

**పంచాయితీరాజ్ రూరల్ డెవలెప్‌మెంట్ కమిషనర్ ఐఏఎస్ అధికారిణి డాక్టర్ శ్రీజన**




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : దేశంలోని పలు రాష్ట్రాల నుండి చేనేతకారుల కళాత్మక ఉత్పత్తులైన సిల్క్ కాటన్ వస్త్రాలు చాలా ఆకర్షనీయంగా ఉన్నాయని. చేనేతకారులను ప్రోత్సహించేలా ఇండియన్ సిల్క్ గ్యాలరీ చేస్తున్న కృషి అభినందనీయమని పంచాయితీరాజ్ రూరల్ డెవలెప్మెంట్ కమీషనర్ ఐఏఎస్ అధికారిణి డాక్టర్ శ్రీజన అన్నారు. ఆదివారం శ్రీనగరాకాలనీలోని సత్యసాయినిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన చేనేత ఎగ్జిబిషన్ ను ఆమె సందర్శించారు. చేనేతకారుల ఉత్పత్తులను మహిళలకు నాణ్యమైన చేనేతవస్త్రాలను వినియోగదారులకు అందించడం శుభపరిణామమన్నారు. దేశంలోని 14 రాష్ట్రాలకు చెందిన చేనేత ఉత్పత్తులను ఈ ప్రదర్శనలో 80స్టాల్స్లో ఏర్పాటుచేశామని నిర్వాహకులు వినయ్కుమార్. శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 10వరకూ వినియోగదారులకు అందుబాటులో ఉంటుదని పేర్కొన్నారు. తిలకించి అభినందించారు.

# క్రీడాకారులు కోడిగుడ్డు తినడం వల్ల కండరాల బలం పెరుగుతుంది

## ఎమ్మెల్యే హరీష్ రావు, వివేకానంద





దుండిగల్ మేజర్ న్యూస్ : క్రీడాకారులు కోడిగుడ్డు తినడం వల్ల కండరాల బలం పెరుగుతుందని, ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రతీ రోజు కోడి గ్రుడ్డు తప్పక తినాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి ఎంఎల్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (నెక్) ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ ను సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావుతో కలిసి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారం సమృద్ధిగా ఉన్న చౌకైన ఆహారం గుడ్డు అని, ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రతీఒక్కరూ రోజు కోడి గ్రుడ్డు తప్పక తినాలని అన్నారు. గుడ్లు ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటాయని, ఇవి శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఇంజనీర్లు, డాక్టర్లుగా తీర్చి దిద్దేందుకు క్లాసులు ప్రారంభం






బేగంపేట్,మేజర్ న్యూస్ 7 : ఐఐటీ, జెఈఈ, నీట్ ప్రవేశ పరీక్షల్లో తర్ఫీదుతో పాటు విద్యార్థులను అద్భుతమైన ఇంజినీర్లు, డాక్టర్లుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో హైదరాబాద్ కేంద్రంగా విద్యాసంస్థ విద్యామం దిర్ క్లాసెస్ ప్రారంభమైంది. 40 ఏళ్లుగా దేశానికి 20 వేల మంది ఐఐటియన్లు, డాక్టర్లను అందించిన అనుభవంతో హైదరా బాద్ లో సేవలు విస్తరిస్తూ.... మాదాపూర్, సుచిత్రల్లో వచ్చే విద్యాసం వత్సరం నుంచి ఇంటర్ తో పాటు ఐఐటీ, నీట్ కోచింగ్ కేంద్రాలను లాంఛనంగా ప్రారంభించింది. ఈ మేరకు బేగంపేట్ గ్రీన్ పార్క్ హెూటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ కార్యకపా లను డీఆర్డీఓ మాజీ ఛైర్మన్ జి. సతీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... విద్యామందిర్ క్లాసెస్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. వీఎంసీ అద్భుత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కేవలం ఐఐటియన్స్, డాక్టర్లను మాత్రమే కాకుండా విద్యాసంస్థలు, దేశానికి అవసరమైన వృత్తి నిపుణులను తయారు చేయాలని పిలుపునిచ్చారు. తాము చదువుకునే రోజుల్లో కేవలం ఐఐటీ రామయ్య కోచింగ్ సెంటర్ మాత్రమే విద్యానగర్‌లో ఉండేదని.... అప్పటి రోజులను గుర్తు చేసుకున్నారు. భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా మలిచేందుకు... నిబద్ధత, క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యం, కార్యదక్షత కలిగిన ఇంజినీర్లను, డాక్టర్లను, ఇతర రంగాల నిపుణులను అందిం చాలని సూచించారు. విద్యామందిర్ క్లాసెస్ సీఈఓ కౌశిక్ మిశ్రా మాట్లాడుతూ...40 ఏళ్లుగా వీఎంసీ ఎదిగిన తీరును వివరించారు. హైదరాబాద్ కేంద్రంగా వీఎంసీ వేలాది విద్యార్థులు, తల్లిదండ్రుల కళలను సాకారం చేస్తుందని ఆకాం క్షించారు. దక్షిణ భారత దేశంలో తొలి సారిగా మాదాపూర్, సుచిత్రల్లో వీఎంసీ ఐఐటీ జేఈఈ, నీట్ తో ఇంటర్ విద్యను అందించనున్నట్లు స్పష్టం చేశారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యార్థులకు అర్థమయ్యే పద్ధతుల్లో విద్యాబోధన ఉంటుందని హామీ ఇచ్చారు.ఐఐటీ, జేఈఈ, నీట్, ఫౌండేషన్‌లలో జాతీయ స్థాయిలోనే అగ్రశ్రేణి విద్యసంస్థగా విద్యామందిర్ క్లాసెస్‌కు ఇప్పటికే పేరుంది. నాణ్యమైన బోధనతో పోటీ పరీక్షల్లో తర్ఫీదునిస్తూ, అత్యుత్తమ ర్యాంకుల సాధనలో లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసింది. ఇప్పుడు హైదరాబాద్ కేంద్రంగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులను పెద్ద సంఖ్యలో ఐఐటియన్లుగా, డాక్టర్లుగా తీర్చిదిద్దేందుకు మాదాపూర్, సుచిత్ర కేంద్రాలుగా విద్యాసంస్థలను ప్రారంభించింది. ఇందుకోసం ఇప్పటికే ఆధునాతన తరగతి గదులను, సాంకేతిక పద్ధతులతో కూడిన బోధనా పద్ధతులు, ఉత్తమ అధ్యాపకులతో ర్యాంకుల వరద పారించేందుకు సర్వసన్నద్ధమైంది. ఈ కార్యక్రమంలో వీఎంసీ పుస్తకాలు, యూనిఫాం, కళాశాల డిజిటల్ వీడియోను ఆవిష్కరించారు. సింబయాసిస్ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ రజనీకాంత్, జీవీకే రెడ్డి, వీఎంసీ ఉపాధ్యక్షులు ప్రతీక్ భట్టాచార్య, దక్షిణాది హెడ్ గౌస్, ఏపీ, తెలంగాణ హెడ్ శైలజా, వీఎంసీ హైదరాబాద్ డైరెక్టర్లు గౌతమి రెడ్డి, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాండవ నృత్య శ్రీనృత్య కళా భారతి డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీ 45వ వార్షికోత్సవం

## చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి : సీనియర్ సివిల్ జడ్జ్ అరుణ కుమారి




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 7 : యువత రాజ్యాంగ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీనియర్ సివిల్ జడ్జ్ అరుణ కుమారి అన్నారు. తాండవ నృత్య శ్రీనృత్య కళా భారతి డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీ 45వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అరుణ కుమారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత చట్టాలపై అవగాహన పెంచుకొని వారి భవిష్యత్తును కాపాడుకోవాలన్నారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను చిన్నతనం నుంచే పిల్లలకు తెలియజేయాలని సూచించారు. గత 45 సంవత్సరాలుగా నృత్య కళా భారతి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. తెలుగు సాంప్రదాయాలను ప్రజలకు తెలియజేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నాట్య గురువులకు నృత్య చూడామణి డా. జక్కా శ్రీకృష్ణ కళాతపస్వి సిహెచ్. శ్రీ వాణి, శ్రీ తాండవ నృత్య నృత్య గురువులు కోన జానకి మోహన్ రావు, కోన లక్ష్మిరాపర్తి అర్చన, కోన విజయ్ కోన హేమలతలను ఘనంగా సన్మానించారు.

# నేడు.. జాజుల గౌరీ పుస్తకావిష్కరణ!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ప్రముఖ రచయిత్రి జాజుల గౌరీ తాజా రచన- భారత బొగ్గు గనుల చరిత్ర పుస్తకావిష్కరణ నేడు తెలంగాణ సాహిత్య అకాడమీలో మధ్యాహ్నమ్ 2 గం.లకు నిర్వహిస్తున్నారు.బి.నర్సింగ్ రావు బీ ఎస్ రాములు ముఖ్య అతిధులుగా హాజరవు తున్నారు. బిక్కి కృష్ణ నమోజు బాలా చారి( అకాడమీ కార్యదర్శి) బైసా దేవదాసు అల్లం నారాయణ రెహమాన్ జూపాక సుభద్ర జ్వలిత పిట్టల రవీందర్ జయరాజు ఆడెపు లక్ష్మీపతి అతిధులుగా హాజరవుతున్నారు.ఈ సందర్భంగా కవి సమ్మేళ్ళనం ఉంటుందని జాజుల గౌరీ తెలిపారు.

# హిల్ట్‌పై రౌండ్ టేబుల్ సమావేశం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :హిల్ట్ ఎవరికోసం.? ఎందుకోసం.?అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక ఆర్థిక విశ్లేషకులు పాపారావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ ఆయాచీతం శ్రీధర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు గోవర్ధన్,రచయిత్రి గోగుశ్యామల, ఇండస్ట్రీ లిస్ట్ యుగంధర్ రావు,జర్నలిస్ట్ రమణకుమార్, ప్రభాకర్,బైండ్ల విజయకుమార్, తదితరులు హాజరై ప్రసంగించారు.

# పుస్తకావిష్కరణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కష్టాలు ఉంటేనే నిలదొక్కుకొని, నిచ్చెన మెట్లు ఎక్కగలుగుతామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస రెడ్డి అన్నారు. హైదరాబాద్, బషీర్ దేశోద్ధారక భవన్ వయోధిక పాత్రికేయ సంఘం ఉపాధ్యాక్షుడు ములుగు రాజేశ్వర్ రావు రచించిన 'నేను -బహువచనం', (ఆత్మకథ), 'అధినాయక జయహే' (కవితాసంకలనం) పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా (ఉమ్మడి ఎపి) రిటైర్డ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహన్ కందా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు రచించిన పుస్తకాలను మోహన్ కందా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వయోధిక పాత్రికేయ సంఘం అధ్యక్షులు దాసు కేశవరావు అధ్యతక్ష వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జర్నలిజంపై ఆత్మకథలు రాస్తున్నారని,చదువుతున్నారని అన్నారు. ప్రస్తుత జర్నలిజంలో కొంత పరిస్థితి మెరుగైందని, గతంలో కంటే భిన్నంగా ఉందని అన్నారు. రాజేశ్వర్ రావు రాసిన ఆత్మకథ నవల మాదిరిగానే ఉందన్నారు. జర్నలిజం సామాజిక దృక్ఫథం, జర్నలిజం సామాజిక ఉన్నతికి పాటు పడాల్సి ఉంటుందన్నారు. పత్రిక రంగాన్ని ఫోర్త్ ఎస్టేట్ రాజ్యాంగంలో పొందుపర్చాలని అనేక మంది పట్టు బట్టారని, కానీ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మాత్రం అందుకు వ్యతిరేకించారని గుర్తు చేశారు. ప్రజల తరపున పనిచేయడానికి పత్రిక రంగం ఉండాలని పట్టుబట్టారన్నారు. ముందుగానే ఊహించి అంబేడ్కర్ పత్రిక రంగాన్ని రాజ్యాంగంలో బంధించకుండా అడ్డుకున్నారని ఆయన చెప్పారు. తెలంగాణ మీడియా అకాడమీ తరపున 12 మంది ప్రముఖ జర్నలిస్టుల పుస్తకాలు ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. పత్రికలకు సంబంధించిన సుమారు ఐదు లక్షల పేజీలను ఆన్ చూసేందుకు అకాడమీ ఏర్పాట్లు చేస్తుందని శ్రీనివాస రెడ్డి చెప్పారు. రిటైర్డ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహన్ కందా మాట్లాడుతూ మాజంలో మీడియాది కీలక పాత్ర అని, అలాంటి మీడియా పరిపక్వత, వివేకం, గౌరవం, బాధ్యతాయుతంగా వ్యవహారిస్తే మరింత విలువ పెరుగుతుందని అన్నారు. సోషల్ మీడియి వచ్చిన తర్వాత మరింత ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రావు జీవితం సినిమా అవుతుందన్నారు. రాజేశ్వర్ రావు రాసిన పుస్తకం చదివితే యువ జర్నలిస్టులు నెర్చుకోవచ్చని అన్నారు. కేంద్ర మాజీ సమాచార కమిషనర్ మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ రాజేశ్వర్ రావు రాసిన పుస్తకం అందరు చదువుకోవాల్సిన పుస్తకమని సూచించారు . పుస్తక పరిచయాన్ని వయోధిక పాత్రికేయ సంఘం ఉపాధ్యాక్షులు టి.ఉదయవర్లు చేయగా, ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జి.వల్లీశ్వర్, ఎమ్మెస్కో సంపాదకులు డి.చంద్రశేఖర్ రెడ్డి, సంఘం కార్యదర్శి కె.లక్ష్మణ రావు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా కెన్నడీ హై ద గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు








నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి కెన్నడీ హై ద గ్లోబల్ స్కూలులో శనివారం, సాయంత్రం 21వ వార్షికోత్సవ వేడుకలు (సమన్వితి) ఉత్సాహోభరితంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా మేజర్ జనరల్ జి. శ్రీనివాస్ కమాండంట్, కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్మెంట్ విచ్చేశారు. ఇందులో కెన్నడీ గ్లోబల్ స్కూల్స్ ఎడ్యుకేషనల్ సొసైటి ప్రెసిడెంట్ బి.సుబ్బారెడ్డి, కెన్నడీ రెసిడెన్సియల్ స్కూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్. సుబ్బారెడ్డి, కెన్నడీ రెసిడెన్సియల్ స్కూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డా. బి. సుధాకర్ రావు, కెన్నడీ హై ద గ్లోబల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్, కమాండర్ ఎన్. కృపాకర్ రెడ్డి, కెన్నడీ హై ద గ్లోబల్ స్కూల్, ఎకడమిక్ డైరెక్టర్ సీనియర్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి భట్ లు జ్యోతి ప్రజ్వలన చేసి వేదికను అలంకరించారు. మేనేజింగ్ డైరెక్టర్, కమాండర్ యన్. కృపాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విలువైన సమయాన్ని వృథా చేయకుండా సృజనాత్మకంగా అలోచిస్తూ ధైర్యోత్సాహాలతో ప్రగతి పథం వైపు పయనించాలనీ, ఇందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమిష్టి కృషి అవసరమని తెలియచెప్పారు. పాఠశాల ఎకడమిక్ డైరెక్టర్, సీనియర్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీ భట్ వార్షిక నివేదికను సమర్పించి, పాఠశాల నిర్వహణా పద్ధతులు వివరించారు. నిపుణులైన ఉపాధ్యాయ బృంద సహకారంతో అత్యుత్తమ ఫలితాలు సాధించామనీ, విద్యార్థులను ఉన్నతమైన వ్యక్తిత్వంతో తీర్చిదిద్దడానికి, చదువుతో పాటు క్రీడలు, సాంకేతిక విద్య, నైతిక విలువలను ప్రోత్సహిస్తూ తల్లిదండ్రుల సహాయ సహకారాలతో కృషి చేస్తున్నామని తెలియ పరచారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మేజర్ జనరల్ జి. శ్రీనివాసరావు ప్రసంగిస్తూ స్వయం క్రమశిక్షణ, నైతికత, సేవా భావతత్వం, దేశభక్తి అలవరచుకోవాలన్నారు. ఒక సైనికుడిలో ఉండే ధైర్యం, ఒక శాస్త్రవేత్తలో ఉండే ఆలోచనా శక్తి, ఒక నాయకుడిలో ఉండే సామర్థ్యం విద్యార్థులలో నిక్షిప్తమై ఉంటుందని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శిక్షణలో అ నైపుణ్యాలను మెరుగుపరచుకొని దేశానికి వెన్నుముకలై, ప్రగతి పథంలో నడవాలని వివరిస్తూ విద్యార్థులలో స్ఫూరిని నింపారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులకు విలువైన బహుమతులు అందజేసి అభినందించారు. తరువాత సమన్వితి అనే అంశంతో సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ముగ్ధులను చేశాయి.

# రేడియో కాలనీలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

▶▶ కాలనీలో ప్రాధాన్యతా క్రమంలో సమస్యలు పరిష్కారమవుతుయన్నాయి ▶▶ కార్పోరేటర్ రాగులకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ అధ్యక్షుడు కటకం వెంకటేష్, కాలనీ వాసులు





వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని రేడియో కాలనీ కమ్యూనిటీ హాల్, పార్క్ నిర్మాణానికి ఆదివారం శంఖుస్థాపన జరిగింది. కార్యక్రమానికి కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై కాలనీ వాసులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యోఉలు కటకం వెంకటేష్ మాట్లాడుతూ మా రేడియో కాలనీ సమస్యలన్నింటిని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నారని వారికి మా కాలనీ సంక్షేమ సంఘం, కాలనీ వాసుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కాలనీలో డ్రైనేజీ, రోడ్లు అభివృద్ధి, కాలనీ సౌకర్యాల ఏర్పాటులో వారి కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ కోటేశ్వర్‌రావు, స్మార్ట్ ప్రసిడెంట్ కృష్ణారెడ్డి, మల్లికార్జున నగర్ కాలనీ ప్రసిడెంట్ నర్సిరెడ్డి, శక్తినగర్ ప్రసిడెంట్ అజయ్‌కుమార్‌యాదవ్, కాలనీ మహిళా అధ్యక్షురాలు సునంద, ఇతర కాలనీ మహిళలు, యువత పాల్గొన్నారు. కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అభినందనీయులని ఈ సందర్భంగా పలు కాలనీల వాసులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ ఆధ్వర్యంలో 'గోల్ఫ్ ఫర్ ఛారిటీ' టోర్నమెంట్

## నేత్ర సంరక్షణ సేవలను బలోపేతం చేయడానికి నిధుల సమీకరణ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: రోటరీ ఇంటర్నేషనల్ నెట్‌వర్క్‌లో భాగమైన రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ , 'యాన్యువల్ గోల్ఫ్ ఫర్ ఛారిటీ' టోర్నమెంట్‌ను తొమ్మిదోసారి విజయవంతంగా నిర్వహించింది. ఈ ఛారిటీ టోర్నమెంట్ ద్వారా సేకరించిన నిధులను హైదరాబాద్‌లోని రామ్‌దేవ్‌రావు హాస్పిటల్‌లో గల కంటి సంరక్షణ కేంద్రంలో నేత్ర సంరక్షణ సేవలు, అధునాతన సర్జికల్ పరికరాలను బలోపేతం చేయడానికి వినియోగిస్తారు. సేవ, సమైక్యత రోటరీ లక్ష్యం: 110 సంవత్సరాలకు పైగా, రోటరీ సంస్థ ప్రపంచవ్యాప్తంగా అక్షరాస్యత, శాంతి, నీరు మరియు ఆరోగ్యం వంటి సుస్థిర ప్రాజెక్టులపై పనిచేస్తోంది. 1988లో స్థాపించబడిన %=జఎణ%, ఈ అంతర్జాతీయ నెట్‌వర్క్‌లో భాగమై, 75 మందికి పైగా సభ్యులతో ఫెలోషిప్, సేవ మరియు రోటరీ ఫౌండేషన్‌కు కృషి చేయడంలో గొప్ప సంప్రదాయాన్ని కలిగి ఉంది. ఈ సందర్భంగా, రోటరీ డెక్కన్ అధ్యక్షురాలు అను ఖేంద్రీ మాట్లాడుతూ, "ఇది మా 'రోటరీ గోల్ఫ్ ఫర్ ఛారిటీ టోర్నమెంట్' యొక్క 9వ ఎడిషన్. ఈ కార్యక్రమానికి 120 మందికి పైగా గోల్ఫ్ క్రీడాకారుల నుండి మరియు స్పాన్సర్‌ల నుండి అద్భుతమైన మద్దతు లభించింది." రామ్‌దేవ్‌రావు ఆసుపత్రికి నిధులు: "మా స్పాన్సర్‌ల ఉదారత, విరాళాలు మరియు వారి సీఎస్ఆర్ నిధుల ద్వారా చేసిన గణనీయమైన నిబద్ధత, రోటరీ డెక్కన్ సేవా కార్యకలాపాలకు, ముఖ్యంగా కూకట్‌పల్లిలోని రామ్ దేవ్‌రావు ధార్మిక ఆసుపత్రిలోని కంటి సంరక్షణ కేంద్రంలో అధునాతన సర్జికల్ పరికరాలను అందించడానికి మరియు కంటి సంరక్షణ సేవలను బలోపేతం చేయడానికి దర్శకత్వం వహించబడుతుంది" అని ఆమె తెలిపారు.

## ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్‌కు ఘన సన్మానం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ మేధావులు ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్. ఎం రాజ్ నారాయణ ముదిరాజ్ జాతీయ సమైక్యత, పర్యావరణ పరిరక్షణ, మానవ హక్కులు, చట్టాలపై, వివిధ వ్యాధుల పట్ల సదస్సులు,ర్యాలీలు,అవగాహన శిబిరాలు నిర్విరామంగా నిర్వహిస్తున్నందుకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్య పల్లి నందా తోపాటు జస్టిస్ ఎంఎస్కే జస్వాల్,జస్టిస్ సివై సోమయాజులు, జస్టిస్ శ్యాంప్రసాద్, జస్టిస్ వామన్ రావు దేశపాండే,జస్టిస్ పి లక్ష్మణ రెడ్డిలు శాలువా, పూలమాల, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు, వివిధ తెలంగాణ హైకోర్టు వివిధ కోర్టుల న్యాయవాదులు వివిధ యూనివర్సిటీ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# మహా ధర్నా!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఇచ్చిన హామీలు తీర్చకుండా మాట తప్పి ఉత్సవాలు చేయడం సరికాదని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు.ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో నిర్వహించిన మహా ధర్నా లో ఆయన పాల్గొన్నారు.సీ ఎం హామీల అమలుపై చర్చకు రావాలని కిషనరెడ్డి సవాల్ విసిరారు.తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచంబర్ రావు మాట్లాడుతూ మహా ధర్నా కాదు మహా యుద్ధం ప్రారంభం అయిందని కాంగ్రెస్ ను గద్దె దింపుతామని ఆయన అన్నారు.టీఆర్ఎస్ పాలన కాంగ్రెస్ పాలన చూసిన ప్రజలు ఈ సారి బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరారు.జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ కాదు గెలిచింది మజ్లీస్ అని రాంచందర్ రావు అన్నారు.ఎంపీ డీ కే అరుణ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి బీజ్జేపీ వల్లనే సాధ్యం అయిందన్నారు.

## విజ్ఞాన్‌లో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : విజ్ఞాన్స్ బోట్రీ స్కూల్ నిజాంపేట్ లో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెరీర్ గైడెన్స్ నిపుణులు కె. రజనీకాంత్ (ఐఐటీ ఢిల్లీ), విజ్ఞాన్ వైస్ చైర్ పర్సన్ రాణి రుద్రమదేవి, రజనీకాంత్, విజ్ఞాన్ సీఈఓ శ్రీకాంత్ లు అతిథులు విచ్చేశారు. ఈ సందర్భంగా విజ్ఞాన సంస్థల వైస్ చైర్ పర్సన్ రాణి రుద్రమదేవి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే ఒక మంచి లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని, దానికి పాఠశాల సంపూర్ణ సహకారాన్ని అందించాలని, విజ్ఞాన్ ఈ విషయంలో చాలా శ్రద్ధ తీసుకుంటామని, స్కూల్లో విజన్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఎవరికి ఏ కెరీర్ ఇష్టమో దానికి అనుగుణంగా ప్రోత్సహిస్తామన్నారు. బాగా చదివే వారితో పాటు స్లో లెర్నర్స్ కోసం ప్రత్యేక ప్రోగ్రాం చేపడతామని అన్నారు. బ్యాక్ టు బేసిక్స్ నుంచి పరీక్షల్లో మంచి మార్కుల కోసం ప్రత్యేక శిక్షణ మెటీరియల్, పరీక్షలు ఉంటాయన్నారు. 50 ఏళ్ళలో విజ్ఞాన్ ఎంతో మంది విద్యార్థులకు అద్భుతమైనటువంటి కెరీరనందించిందని, వేలాదిమంది విజ్ఞాన్ లో విజయం సాధించారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇది కొనసాగుతుందని, కొత్త బ్రాంచ్లు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విజ్ఞాన్ సీఈవో శ్రీకాంత్ మాట్లాడుతూ విజ్ఞాన్ లో చేరితే సామాన్యులు కూడా అసామాన్యులుగా మారవచ్చు అనడానికి తానే ఉదాహరణ అని అన్నారు. ముఖ్య అతిథి కె. రజనీ కాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు తప్పని సరిగా విజన్ ఉండాలని, భవిష్యత్తులో ఎలా ఉండాలని అనుకుంటున్నారో వాటిని వ్రాసుకుని, ఒక పద్ధతి ప్రకారం ప్రయత్నం చేసి సాధించాలని, సాధించడానికి క్రమశిక్షణ అవసరమని, మొక్కవోని దీక్షతో మిలట్రీ డిసిప్లిన్ తో ముందుకు పోవాలన్నారు. అప్పుడే అనుకున్న రంగములో విజయం సాధించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2500 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# బలిదానాలు వద్దు బలోపేతం అవుదాం

● ఆర్థిక, రాజకీయ రంగాల్లో విశ్వకర్మలు ఎదగాలి ● ఆత్మహత్యలు కాదు హక్కుల కోసం పోరాడుదాం ● అన్నింటా వెనుక ఉన్న మనం ముందుకు సాగాలి ● ఐక్యమత్యంతో హక్కుల కోసం ఉద్యమిద్దాం ● విశ్వకర్మ ప్రజాప్రతినిధులు విశ్వకర్మల అభ్యున్నతికి కృషి చేయాలి ● అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఆనాడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం శ్రీ కాంతాచారి ప్రాణ త్యాగం. నేడు బిసిల 42 శాతం రిజర్వేషన్ల కోసం సాయి ఈశ్వరాచారి బలిదానం. హక్కుల కోసం, అస్థిత్వం కోసం, ప్రాంత అభివృద్ధి కోసం, జాతి అభ్యున్నతి కోసం విశ్వకర్మలు ప్రాణత్యాగాలు చేస్తున్నారు. ఇక ముందు ఇది జరుగకూడదు హక్కుల కోసం, అస్తిత్వం కోసం, జాతి అభ్యున్నతి కోసం బలిదానాలు, ఆత్మహత్యలు కాదు పోరాటం చేయాలి. ఒక నాడు మంచి సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషించిన విశ్వకర్మ (పంచదాయలం) లం నేడు పాలకుల నిర్లక్ష్యం మూలంగా విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అత్యంత వెనుకబడ్డామని అన్నింటా వెనుకబడ్డ మనం ఏకం కావాల్సిన అవసరం ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆకాంక్షించారు. ఇక నుంచి బలిదానాలు కాదు హక్కుల కోసం పోరాటం చేయాలని అందుకు విశ్వకర్మ ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులు ముందుకు రావాలని ఆయన కోరారు. బిసి జాబితాలోని అయిదారు కులాలు ఆర్థిక, రాజకీయ రంగాల్లో ముందున్నాయని మనమెందుకు వెనుకబడాలని, మనలో ఏకత్వం లోపించడమేనని జగన్నాదం ఆవేదన వ్యక్తం చేశారు. అస్తిత్వం కోసం, ప్రాంతం కోసం బలిదానాలు చేసుకున్న విశ్వకర్మ అమరుల త్యాగాలను పాలకవర్గాలు పట్టించుకోకపోవడం పట్ల ఆయన వాపోయారు. ప్రత్యేక తెలంగాణ కోసం ఎంతో శ్రమించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను కూడా పాలకవర్గాలు గుర్తించకపోవడం విచారకరమన్నారు. ఇక నుంచైనా విశ్వకర్మలు ఆత్మహత్యలకు పాల్పడకుండా హక్కుల కోసం పోరాటం ఎంచుకోవాలని జగన్నాదం పిలుపునిచ్చారు. ముఖ్యంగా విశ్వకర్మ యువత ముందుకు రావాలని మన హక్కుల కోసం ప్రశ్నించాలన్నారు. వివిధ పార్టీలలో ఉన్న విశ్వకర్మ ప్రజా ప్రతినిదులు, రాజకీయ నాయకులు విశ్వకర్మల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, చట్ట సభలలో పోటీ చేసే విశ్వకర్మలకు ప్రోత్సాహం అందించాలని ఈ సందర్భంగా జగన్నాదం విజ్ఞప్తి చేశారు.

# మానవత్వాన్ని చాటిచెప్పిన మంగళ్‌హాట్ పోలీసులు

## రోడ్డుమీద శరీరంపై పురుగులుపడి నిస్సహాయస్థితిలో పడిఉన్న మహిళను అక్కున చేర్చుకున్న మంగళ్‌హాట్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః అది మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధి. ఆ పరిధి ప్రాంతంలో ఓ అనాధ గుర్తు తెలియని మహిళ మంగళ్‌హాట్ ప్రాంతంలో రోడ్డు ప్రక్కన నిస్సహాయస్థితిలో శరీరంమీద పురుగులు స్వైరవిహారంచేస్తూ ,ఆకలితో అలమటిస్తూ పూర్తిగా నీరసించిపోయి పడి ఉంది. రోడ్డు ప్రక్కన నిస్సహాయస్థితిలో పడి ఉన్న విషయం తెలుగుకున్న మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్ వెంటనే స్పందించి, ఇన్‌స్పెక్టర్ ఆదేశాలమేరకు ఎస్.ఐ. తోట అనూష ,పి.సి. మంజుల,పి.సి.సుమంత్ (బి.సి.-3)లుకల్పి నిస్సహాయస్థితిలో పడి ఉన్న మహిళను అక్కున చేర్చుకుని,ఆమెను వెంటనే వైద్య చికిత్స నిమిత్తం ప్రత్యేకంగా అంబులెన్స్‌ను తీసుకువచ్చి, ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్ళి,దగ్గర ఉండి,ఆమె వేసుకున్న బట్టలను మార్చివేసి, శుభ్రంగా స్నానం చేయించి, శుభ్రమైన దుస్తులు ధరింప జేశారు. ఆమెకు అక్కడి డాక్టర్లతో పూర్తి వైద్య సేవలు అందించిన తర్వాత ఆమె పూర్తిగా కోలుకోవడంతో,ఇన్‌స్పెక్టర్ మహేష్ సహకారంతో ఆ మహిళను తాత్కలికంగా ఓల్డ్ ఏజ్ హోమ్‌లో చేర్పించి,తమవంతు సేవలు అందించారు. ఏదిఏమైన సకాలంలో మంగళ్‌హాట్ పోలీసులు మానవత్వంతో స్పందించి, ఓ నిండు ప్రాణానికి పునః జన్మను ప్రసాదించినట్లు అయింది. స్థానిక ప్రజలుసైతం రోడ్డు ప్రక్కన నిస్సహాయస్థితిలో పడిఉండి,ఆమె వైపు ఏ ఒక్కరు కనికరించి, ఆదుకోలేని పరిస్థితిలో మంగళ్‌హాట్ పోలీసులు మానవత్వంతో స్పందించి, ఆపస్మారక స్థితిలో పడి ఉన్న మహిళపట్ల కనికరం చూపించి,మానవత్వాన్ని చాటి చెప్పడం ఎంతో అభినందనీయం. స్థానిక ప్రజలుసైతం మంగళ్‌హాట్ పోలీసుల పనితీరుపట్ల హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# యాదవ సంఘాల జె.ఎ.సి ఆవిర్భావ సభ సమావేశం విజయవంతం

● యాదవ జె.ఎ.సి ఏర్పాటు ● చైర్మన్‌గా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃహైదరాబాద్ నగరంలోని మల్కాజ్‌గిరి మనిషా ప్రియా గార్డెన్ లో యాదవ జె.ఎ.సి ఆవిర్భావ సభ సమావేశం యాదవ సంఘాల ఆధ్వర్యంలో అల్లాడి శరత్‌కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యాదవ్ సంఘాల ప్రతినిధులు అందరు కలిసి జెఎసి కమిటి చైర్మన్ గా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ చిలకల శ్రీనివాస్ యాదవ్, అధ్యక్షులుగా సిద్ది రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా అల్లాడి శరత్‌కుమర్ యాదవ్, సందబోయిన ప్రసాద్ యాదవ్, జనరల్ సెక్రటరీగా బీనమోని మల్లేష్ యాదవ్, సెక్రటరీగా రామ్ యాదవ్, పబ్లిసిటీ సెక్రటరీ ప్రశాంత్ యాదవ్, రిషి యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అంజియాదవ్, తోకల మహేష్ యాదవ్, ఛీఫ్ అడ్వైజర్స్‌గా వాసు కె యాదవ్, దాసరి నాగేష్ యాదవ్, మహిళా విభాగం అధ్యక్షురాలుగా సందవేణి మంజులవాణి యాదవ్, తండా ఉపేంద్రమ్మ యాదవ్, ఐటి సెల్ వింగ్ రాజు యాదవ్, లీగల్ సెల్ వింగ్ పొన్నం రవీందర్ యాదవ్, అరుణ్‌కుమార్ యాదవ్, మామిడి సాయి యాదవ్, ఎంప్లాయి వింగ్ తోట శ్రీనివాస్ యాదవ్, యువజన విభాగం అధ్యక్షులుగా గంగుల మధు యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ జెఎసి కమిటి ఎజెండాలుగా పలు డిమాండ్‌లను ప్రభుత్వం ఉంచుతున్నట్లు ఈ సందర్భంగా జెఎసి ప్రతినిధులు తెలిపారు. గతంలో యాదవులకు ఉన్న ఎస్.ఎన్.టి రిజర్వేషన్ పునరుద్దరణ చేయాలి, యాదవ్ కార్పోరేషన్ ఏర్పాటు, గొర్ల కాపర్ల సంఘాలకు అటవీ భూములను కెటాయించాలి, పాల కేంద్రాలను యాదవ సంఘాలకు కెటాయించాలి, యాదవ విద్యార్థులకు ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ గ్రూప్ 1,2 ఉద్యోగాలకు కోచింగ్ సెంటర్లు ఏర్పాట్లు చేయాలి, గొర్రెల కాపర్లకు నూరు శాతం ఉచిత ఇన్సూరెన్స్ కల్పించడం, యాదవులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించడం, షీఫ్ ఫెడరేషన్ కు అన్ని జిల్లాల్లో ప్రభుత్వం వెంటనే ఎన్నికలు నిర్వహించాలి, యాదవ కమ్యూనిటీ భవనాలను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలి, కోకాపేట్‌లో ఉన్న యాదవ భవనాన్ని ఓపెన్ చేసి వెంటనే యాదవులకు అప్పగించాలి అనే డిమాండ్‌ల ను ప్రభుత్వం ముందు ఉంచి సాధించుకోవాలని ఈ సందర్భంగా జె.ఎ.సి ప్రతినిధులు సమావేశంలో తీర్మాణించారు. ఈ సందర్భంగా యాదవ జెఎసి నూతన చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో అభివృద్ది చెందాలన్నారు. యాదవుల ఐక్యత కోసం యాదవ జెఎసి పని చేస్తుందన్నారు.

# ధర్నా చౌక్ బీజేపీ ర్యాలీలో పాల్గొన్న బౌద్ధనగర్ బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సాయి ప్రసాద్ గౌడ్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను గ్యారెంటీలను నెరవేర్చకుండా కాలయాపన చేసిన సందర్భంగా ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న బౌద్ధనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సాయి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో స్కూటర్ ర్యాలీ ద్వారా ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రవి ప్రసాద్ గౌడ్ మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, సత్యనారాయణ దత్తు లడ్డు నాగరాజు ఓంలు రూప్ సాయి నర్సింగ్ కుమార్ సినిమా రాజు సుశీల నాగమణి నవీన్ ఉమాపతి సురేష్ లింగం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నాలో పాల్గొన్న కార్పొరేటర్




హయత్ నగర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు నెరవేర్చలేదని వైఫల్యాలను నిరసిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ కార్పొరేటర్ కళ్యాణ్ నవజీవన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అన్ని మోసపూరితమైన అని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పుడు ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు.

# కార్పొరేటర్ వైఫల్యం వల్లే బాలుడిపై వీధి కుక్కల దాడి



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ పరిధిలోని శివగంగా కాలనీలో ఇటీవల మూగ బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయని, దీనికి స్థానిక కార్పొరేటర్ అసమర్థత, వైఫల్యమే కారణమని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జెక్కిడి రఘువీర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం దాడి జరిగిన ఘటన ప్రాంతాన్ని ఆయన కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. అనంతరం పట్టణంలోని నీలోఫర్ ఆసుపత్రికి వెళ్లి బాలుడిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎక్కడి చారిటబుల్ ట్రస్ట్ తరపున బాలుడికి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక కార్పొరేటర్ పనులు సరిగా లేకపోవడం, చెత్త సేకరణ పై దృష్టి సారించకపోవడం వల్లనే వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని మండిపడ్డారు. అక్రమ నిర్మాణాన్ని కాపాడడానికి పెట్టిన కృషి కొంచెం అయినా ప్రజా సమస్యల పరిష్కారాల మీద పెట్టి ఉంటే మన్సూరాబాద్ ఎప్పుడో బాగుపడేది అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో శివగంగా కాలనీ అధ్యక్షులు తొంట బాబు, గిరి శ్రీనివాస్ గౌడ్, దిగ్విజ రెడ్డి, మిర్యాల రమేష్, జానకి రామయ్య, కాలనీ నివాసులు, అనిల్ కుమార్, వీరన్నగుట్ట కాలనీ అధ్యక్షులు నర్సింహా యాదవ్, కేకేఎల్ గౌడ్, ఎల్ల స్వామి, శ్రీకాంత్, హరి గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నాటి ఎంపీ నేటి సీఎం కావడం మన అదృష్టం - సీసీ రోడ్డు ప్రారంభించిన కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం, లింగోజిగూడ డివిజన్ పరిధిలోని కృష్ణా నగర్ కాలనీలో 34 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్ ను ఆదివారం కాలనీ వాసులతో కలిసి ప్రారంభించిన కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి ఎంపీ రేవంత్ రెడ్డి హామీ మేరకు చేసిన అభివృద్ధి పనులు ఇప్పుడు మరింత వేగంగా సాగుతున్నాయని తెలిపారు. నాటి మన ఎంపీ నేడు సీఎం కావడం వల్ల లింగోజిగూడ డివిజన్ అభివృద్ధికి కోట్ల రూపాయలు రావడం జరుగుతోంది అని అన్నారు.డివిజన్‌లో ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు హామీ ఇచ్చారు. ప్రజలు చెల్లిస్తున్న పన్నులతోనే ఈ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని తెలిపారు.త్వరలోనే ముఖ్యమంత్రి ని లింగోజిగూడ డివిజన్‌కు తీసుకొస్తామని ప్రకటించారు. అలాగే ముఖ్యమంత్రి చేతుల మీదుగా త్వరలోనే బండ్ డెవలప్మెంట్ ట్రంక్ లైన్ పనులు,
సరూర్ నగర్ లేక్ బ్యూటిఫికేషన్, నూతన వంతెన వంటి ప్రధాన పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగాపురం పద్మ నియామకం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ పార్లమెంట్ లో పాసైన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు సబ్ కోటా కల్పించాలని అప్పుడే బి.సి. మహిళల కు రాజ్యాధికారం దక్కుతుందని బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణా రాష్ట్ర స్థాయి మహిళా సంఘాల కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ, మహిళ బిల్లులో బి.సి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్ధకత లేదన్నారు. ఇప్పటికే మహిళ బిల్లు రాజ్యసభ, లోక్ సభలో కూడా ఆమోదం పొందిందని అన్నారు. మహిళా బిల్లు గురించి గొంతులు చించుకొని మాట్లాడే రాజకీయ పార్టీల నాయకులు బి.సి మహిళల గురించి, వారికి జరుగుతున్న అన్యాయాల గురించి, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బి.సి.లంటే చిన్న చూపా.. బి.సి సబ్ కోటా గురించి అసెంబ్లీ లో మొక్కుబడిగా తీర్మానం చేసి చేతులు దులుపుకుంటే సరిపోతుందా పని ధ్వజమెత్తారు. జనాభాలో సగం ఉన్న బి.సి.మహిళలకు కోటా ఇవ్వకుండా మహిళల గురించి మాట్లాడటం అన్యాయమన్నారు. మహిళ బిల్లులో రాజకీయ రిజర్వేషన్ల తో పాటు విద్యా , ఉద్యోగాలలో కూడా 50 శాతం రిజర్వేషన్ల ను ప్రవేశపెట్టాలని కోరారు రాజకీయ రిజర్వేషన్ల ను పెడితే 180 మంది మహిళలు పార్లమెంటులో సభ్యులవుతారు. కాని ఉద్యోగాలలో రిజర్వేషన్లుపెడితే కేంద్ర ప్రభుత్వం లోని 54 లక్షల ఉద్యోగాలలో, 27 లక్షల ఉద్యోగాలు, 29 రాష్టలలో కలిపి ఒక కోటి 80 లక్షల ఉద్యోగాలలో 90 లక్షల ఉద్యోగాలు మహిళలకు దక్కుతాయని అన్నారు. మహిళలను చైతన్యం చేయాలి. అధికారంలో వాటా



ఇవ్వాలని కృష్ణయ్య కోరారు.సంపూర్ణ మద్యపాన నిషేధం విదించినపుడే మహిళా ప్రగతి జరుగుతుంది. మహిళలపై అత్యాచారాలు తగ్గుతాయి. బీహార్ లో మద్యపాన నిషేధం విధించిన తర్వాత అత్యాచారాలు, హత్యలు తగ్గిపోతాయని అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ ర్యాగ అరుణ్ కుమార్ మాట్లాడుతూ స్త్రీలపై అత్యాచారాలు, హత్యలకు సినిమా రంగం కూడా తోడవుతు%శీ%దన్నారు. ఈ సందర్భంగా తెలంగాణా బి.సి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలుగా గంగాపురం పద్మ ను నియమిస్తూ, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య నియామక పత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.సి సంఘం అధ్యక్షులు గవ్వల భరత్, జాతీయ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ అనురాధ గౌడ్, దివ్య, దీపా, పద్మ, వసంతమ్మ, జ్యోతి, అపర్ణ, రాజకుమారి, లక్ష్మి సౌజన్య, ప్రియాంక స్వప్న, లక్ష్మి యాదవ్, పుష్ప లతా, రాజేశ్వరి, మాధవి తదితరులు మహిళలు పాల్గొని ప్రసంగించారు.

## మహాధర్నాకు తరలిన కార్పొరేటర్ శ్రవణ్, బీజేపీ నాయకులు






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బిజెపి రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ తో పాటు బీజేపీ నాయకులు పలువురు ఇందిరా పార్క్ లో నిర్వహించిన ధర్నాకు తరలి వెళ్లారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లన్నీ ఈ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అమలు కాలేదని, ఇకనైనా అమ లు చేయాలని డిమాండ్ చేస్తూ ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్, బీజేపీ జిల్లా కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు శ్రీని వాస్ ముదిరాజ్, సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చిందని, కానీ, రెండు ఏళ్ల ప్రభుత్వ హయంలో హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఆనాడు ఇచ్చిన హామీలు ఏ విధంగా నెరవేర్చాలో తమకు తెలుసునన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈరోజు ఎక్కడికి పోయినా రూపాయి అప్పుపుట్ట డం కష్టంగా మారిందని చేతులు ఎత్తివేశారని విమర్శించారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి కేంద్రం ఇచ్చే నిధులను దారి మళ్లించకుండా సద్వినియోగం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రభుగుప్తా, అశోక్, శేషగిరి, శంకర్ యాదవ్, మహేందర్, భానుతేజ, హరిశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలోని అన్ని రకాల వివక్షలపై అడ్వకేట్స్ పోరాడాలి : విశ్రాంత జిల్లా జడ్జి నిమ్మ నారాయణ




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సమాజంలోని అన్ని రకాల వివక్షలపై అడ్వకేట్స్ పోరాడాలని విశ్రాంత జిల్లా జడ్జి నిమ్మ నారాయణ సూచించారు. ఈ మేరకు శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వర్ధంతి పురస్కరించుకొని అంబేద్కరైట్ లాయర్స్ ఆర్గనైజేషన్
ప్రెసిడెంట్ సామ్రాట్ నరేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జి నిమ్మ నారాయణ విశిష్ట అతిథిగా రిటైర్డ్ జడ్జి గౌతమ్ ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిమ్మ నారాయణ మాట్లాడుతూ సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో ప్రజలంతా జీవించాలన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడాలని కోరారు. సమాజంలో అడ్వకేట్స్ పాత్ర గణనీయమైనదని దాన్ని నిలబెట్టడం కోసం కృషి చేయాలని సూచించారు. సామ్రాట్ నరేందర్ మాట్లాడుతూ 41 ఏ, సిఆర్పిసి స్టేషన్ బెయిలు రద్దు చేయాలని, అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట ను రూపొందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాబోయే బార్ కౌన్సిల్ ఎలక్షన్ 2026లో మెంబర్గా పోటీ చేస్తున్న పసలకొండ అశోక్ కుమార్ ను బలపరుస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో ఎస్ నాగేందర్, ఆస రాజు, అంబేద్కరైట్ లాయర్స్ ఆర్గనైజేషన్ వాయిస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్ బాలరాజు యాదయ్య రాంబాబు మధ్యలో రాయప్ప పెద్దిరాజు గోమా సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ సుచిత్ర చౌరస్తా లోని టీఎన్ఆర్ నార్త్ సిటీ మాల్ పక్కన గల మైదానంలో తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 18 పడులతో మహా పడి పూజ మహెూత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్తవ్యాన్ని ధర్మబద్ధంగా చేయాలని తెలిపేదే అయ్యప్ప తత్వమని, మనలోని దుర్గుణాలను వదిలి సన్మార్గం వైపుగా నడిపేదే అయ్యప్ప దీక్షా అని అన్నారు. ఈ కార్యక్రమంలో తత్వమసి సేవా సంఘం సభ్యులు చంద్రం స్వామి, మురళీకృష్ణ స్వామి, జైహింద్ గౌడ్, నాగరాజు స్వామి, కృష్ణారెడ్డి స్వామి, శ్రీధర్ స్వామి, శివకుమార్ స్వామి, కుంట సిద్ధిరాములు గురుస్వామి, కృపాకర్ రాజు స్వామి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక భజనలతో సమైక్యతాభావం : పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : 41 రోజుల పాటు కఠోర నియమాలు పాటిస్తూ, సామూహిక పూజలు, భజనలతో సమైక్యతాభావం వెల్లి విరుస్తోందని పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో బాపూజీ స్కూల్స్ చైర్మన్ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహెూత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి అయ్యప్ప స్వాములు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్తవ్యాన్ని ధర్మబద్ధంగా చేయాలని తెలిపేదే అయ్యప్ప తత్వమని, మనలోని దుర్గుణాలను వదిలి సన్మార్గం వైపుగా నడిపేదే అయ్యప్ప దీక్షా అని అన్నారు. అయ్యప్ప మాల ఆధ్యాత్మికతను పెంచుతున్నదని, సామూహిక పూజలతో సమైక్యతాభవంతో భక్తిభావం వెల్లివి రుస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగయ్య, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి నర్సయ్య, లక్ష్మినారాయణ, భారతమ్మ, రమేష్, దుర్గ, యాదగిరి, రాజు, మల్లేష్, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య రక్ష.. అయ్యప్ప నియమాల దీక్ష : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : అయ్యప్ప నియమాల దీక్ష ఆరోగ్య రక్ష అని, మనసు శరీరాన్ని పవిత్రం చేసుకొని ఆధ్యాత్మిక చింతనతో 18 మెట్లు అదిరోహించడం ద్వారా అవిద్య, అజ్ఞానం తొలగిపోయి స్వామి అనుగ్రహం లభిస్తుందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దయా, దీవెనలు ప్రతీ భక్తుడిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింతల దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన చికిత్స అందించాలి

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజలకు నాణ్యమైన చికిత్స అందిస్తూ, మందులు సరసమైన ధరలకు అందజేసి సేవే లక్ష్యంగా అందరికి వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్, సుచిత్ర ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రినోరా ఈఎన్టీ హాస్పిటల్, స్పీచ్ థెరపీ సెంటర్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవే లక్ష్యంగా ప్రేమే మార్గంగా ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఆరోగ్యసేవలు అందజేస్తూ ట్రినోరా ఈఎన్టీ హాస్పిటల్, స్పీచ్ థెరపీ పేరుగడించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్స్ మోడల్ ఫౌండర్, సీనియర్ జర్నలిస్ట్ కీ.శే. మంతెన లింగం కుమారుడు డాక్టర్ మంతెన రవికిరణ్, డాక్టర్ మౌనిక, ఫాదర్స్ మోడల్ స్కూల్ చైర్మన్ మంతెన పద్మ, స్థానిక నాయకులు కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, కుంటి మల్లేష్, తోకల నాగేష్ రెడ్డి, కాలే నాగేష్, కాలే గణేష్, కుంట వేణు, నార్లకంటి కుమార్, వీరంశెట్టి, రాముడు యాదవ్, బాల మల్లేష్, జయం చారి, బాబీ, బస్తీ వాసులు ఉపేందర్, నరేష్, బిక్షపతి, ప్రేమ్, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మహేష్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ల ఎన్నికలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఏ.పి.మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ల ఎన్నికలు ఏలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా సజావుగా,ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందని హైదరాబాద్ జిల్లా ఇన్ఛార్జీ కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఆదివారం నాంపల్లి ఏగ్జిబిషన్ గ్రౌండ్లోని కమలా నెహ్రూ పాలిటెక్నిక్, సరోజినీనాయుడు వనీతా మహా విద్యాలయంలో జరిగిన ఏన్నికల పోలింగ్ కేంద్రాలను డి.ఆర్.ఓ. వెంకటాచారి తోకల్సి పోలింగ్ సరళిని స్వయంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలింగ్ బూత్లలో విధులు నిర్వహిస్తున్న అధికారులతో పోలింగ్ జరుగుతున్న ప్రక్రియ గురించి అడిగితెలుసుకున్నారు. ఏన్నికల నిబంధనలకు అనుగుణంగా, ఏలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా వ్యవహారించాలని ఏన్నికల అధికారులను సూచించారు. హైదరాబాద్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లతోపాటు ఇతర రాష్ట్రాలోని మొత్తం 78 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించగా, 36.16శాతం పోలింగ్ నమోదు అయినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మొత్తం 78 కేంద్రాల్లో 37,142 మంది ఓటర్లకు గాను మహిళా ఓటర్లు 5,087,పురుష ఓటర్లు 8,342 మొత్తం 13,429 ఓట్లు నమోదు అయినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఏన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఏలాంటి సంఘటనలు జరుగకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు సెంట్రల్ జోన్ డి.సి.పి. కె.శిల్పవల్లీ,అదనపు డి.సి.పి. బి. ఆనంద్,ఏ.సి.పి. సంజయ్కు మార్, ప్రవీణ్లు బందోబస్తును పర్య వేక్షిం చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ, లా ఆఫీసర్ శ్రీధర్, డి.సి.ఓ. ప్రసన్న,స్పెషల్ ఏగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ జ్యోతి, నాంపల్లి మండల తహసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్, రెవెన్యూ, పోలీస్, వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శక్తివంతమైన భారతన్ను నిర్మించడం ప్రధాని మోదీకే సాధ్యం

## పార్లమెంట్ సభ్యులు ఆర్. కృష్ణయ్య




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆర్థిక శ్రేయస్సు, పారిశ్రామిక, సామాజిక పురోగతి, పర్యావరణ స్థిరత్వంతో ప్రభావవంతమైన పాలన కొనసాగిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకె శక్తివంతమైన వికసిత్ భారత్ 2047ను నిర్మించడం సాధ్యమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు ఆర్. కృష్ణయ్య అన్నారు. హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీ, పి.జి.ఆర్.ఆర్.సి.ఈ.డి ఆడిటోరియంలో విజన్ 2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. హరి చరణ్ అధ్యక్షత వహించగా ఆర్. కృష్ణయ్య తోపాటు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రో. వి. బాలకిష్ట రెడ్డి, కర్ణాటక కేంద్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రో. బట్టు సత్యనారాయణ, మాజీ మంత్రి అమర్ సింగ్ థిలావత్, ప్రముఖ న్యాయవాది కొండా లక్ష్మి కాంత్ రెడ్డి, సామజికవేత్త డా. డి. రాజ్ కుమార్ జాదవ్ తదితరులు వేదికపై ఆసీనులైనారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ పేదరికం నిర్మూలనతోపాటు పౌరులకు మెరుగైన జీవన నాణ్యతను నిర్ధారించడానికి కీలకమైన సామాజిక అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి వికసిత్ భారత్ 2047 తోడ్పడుతుందని, విజన్ 2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్ కూడా వికసిత్ భారత్ 2047 సాధించడానికి తమ వంతు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వి. బాలకిష్ట రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగమే మనకు అత్యున్నతం అని, దానికి అనుగుణంగానే పారిశ్రామిక, ఆర్థిక ప్రగతి, మెరుగైన విద్య, ఆరోగ్య భారతం కోసం విజన్ 2047 ప్రణాళికలు రూపొందించి, కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డా. పుట్ట పాండు రంగయ్య, సమన్వయ కార్యదర్శి జి. విజయ హరి చరణ్, కోశాధికారి రాజేందర్ నల్లారి తదితరులు పాల్గొన్నారు.

# చిలకలగూడాలో ఇష్టానుసారంగా నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలోని చిలకల గూడా మజీద్ వెనకాల వీధిలో ప్రభుత్వ అనుమతులను అతిక్రమించి ఇష్టానుసా రంగా నిర్మాణం కొనసాగిస్తున్నారని ఈ నిర్మాణానికి ఎటువంటి సెట్ బ్యాక్లు లేకుండా నిర్మాణం పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఘనంగా వేదశాస్త్ర అయ్యప్ప స్వామి

## 12వ మండల పూజ మహోత్సవాలు



అల్లాపూర్, మేజర్న్యూస్ : శ్రీ వివేకానంద నగర్ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీ వేదశాస్త్ర అయ్యప్ప స్వామి వారి 12వ మండల పూజ మహోత్సవం అనగా పుష్కర ఉత్సవము సందర్భంగా ఆలయంలో జరిగే కార్యక్రమముల వివరాలు ఆదివారం ఉదయం సుప్రభాత సేవ 6 గంటల నుంచి పంచామృతాలతో అభిషేకము అర్చన కార్యక్రమం ఉదయం 7.30 గంటలకు ప్రాంగణంలో మామిడి తోరణం ఏర్పాటు చేయుట మరియు సాయంత్రం ఐదున్నర గంటల నుంచి యాగశాల ప్రవేశం అంకురార్పణ అగ్ని ప్రజ్వాలన కార్యక్రమం ఉంటున్నాయని, సోమవారం 4గంటలకు స్వామివారి సుప్రభాత సేవ ఐదు గంటలకి గణపతి హోమం, 6 గంటల నుంచి స్వామివారికి ప్రత్యేకమైన పంచామృతాలతో స్వామివారికి అభిషేకము అర్చన బలిహరణ హోమాధి కార్యక్రమములు మరియు మధ్యాహ్నం 12 గంటల నుంచి కాలనీ వాసులు అందరికీ అయ్యప్ప స్వామిలకు అన్న సమారాధన కార్యక్రమం జరుగును. సాయంత్రం 6 గంటల నుంచి స్వామివారి అష్టాదశ మహా కలశపూజ, పడిపూజ కార్యక్రమం జరగును. 9వ తేది ఉదయం సుప్రభాత సేవ అభిషేకము, అర్చన, సాయంత్రం 5గంటల నుంచి శ్రీ వివేకానంద నగర్ పురవీధులలో స్వామివారికి కేరళ వాయిద్యాలతో సన్నాయి వాక్యాలతో మరియు కోలాటాలతో మహిళలు దీపాలతో ఊరేగింపు మహోత్సవం ఉంటుంది. కావున కమిటీ సభ్యులు అందరూ విచ్చేసి ఆ యొక్క కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థాన ప్రాంగణ కమిటీ కోరుతున్నారు.

## శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆదివారం భువనేశ్వరి ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. ఈ కుంకుమార్చనలో దాదాపు 300 మంది మహిళలు పాల్గొన్నారు. శ్రీరామవరపు సుధాకర్, ఎన్.వి.ఎల్. నరసింహారావు, రామారావు, జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## మెస్సి మ్యాచ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు - హైదరాబాద్ క్రీడా చరిత్రలో చిరస్మరణీయ ఘట్టం




ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనల్ మెస్సి పాల్గొనే ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్ దేశవ్యాప్తంగా ఫుట్‌బాల్ అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తుందని, ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు దేశం నలుమూలల నుంచి వేలాది మంది అభిమానులు హైదరాబాద్‌కు తరలివస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈనెల 13న డిసెంబర్ 13న జరగనున్న మెస్సి ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్ ఏర్పాట్లను ఉప్పల్ స్టేడియంలో పరిశీలించిన అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా లియోనల్ మెస్సికి అపారమైన అభిమానగణం ఉందని, ఆయన మ్యాచ్ అంటేనే క్రీడాభిమానులు ఊగిపోతారని చెప్పారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వేళ, హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో అతిథులు రాకపోకలు సాగుతున్న నేపథ్యంలో భద్రతా వ్యవస్థను కట్టుదిట్టంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని విభాగాల సమన్వయంతో ఈ మ్యాచ్‌ను విజయవంతం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. మెస్సి హైదరాబాద్‌కు రాకపోకల మార్గాలు, ముఖ్యమంత్రి, మంత్రులు, వీఐపీల రాకపోకలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు. అభిమానుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని మెట్రో, ఆర్టీసీ ద్వారా ప్రత్యేక రవాణా సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని, నిర్ణీత సమయానికి ముందే స్టేడియానికి చేరుకోవాలని ఆయన సూచించారు. ఇదే సందర్భంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, లియోనల్ మెస్సి మ్యాచ్ నిర్వహణ తెలంగాణ క్రీడా చరిత్రలో చిరస్థాయిగా నిలిచే ఘట్టమని అన్నారు. ఇది కేవలం ఒక ఫుట్‌బాల్ మ్యాచ్ మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్ర క్రీడా సామర్థ్యాన్ని, నిర్వహణ నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటే మహత్తర అవకాశం అని పేర్కొన్నారు. దేశం నలుమూలల నుంచి, విదేశాల నుంచి సైతం అభిమానులు వస్తున్న నేపథ్యంలో స్టేడియంలో ప్రవేశ గేట్లు, పార్కింగ్, త్రాగునీరు, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అన్ని ఏర్పాట్లు అత్యున్నత ప్రమాణాలతో చేస్తున్నామని శివసేనారెడ్డి తెలిపారు. అభిమానులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ శాఖ, హెచ్‌సీఏ, క్రీడా శాఖ సమన్వయంతో అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యానికి మెస్సి మ్యాచ్ సాకారం అవుతున్నదానికి నిదర్శనమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల నేతృత్వంలో హైదరాబాద్ అంతర్జాతీయ క్రీడా వేదికగా మరింత పటిష్టంగా నిలుస్తుందని శివసేనారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడిషనల్ డీజీ విజయ్ కుమార్, రాచకొండ సీపీ సుధీర్ బాబు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ప్రతినిధులు, హెచ్‌సీఏ అధికారులు, ఖైరతాబాద్ జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశసేవలో గాయపడిన జవాన్లకు కార్పొరేట్ చేయూత






ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : దేశాన్ని కాపాడుతూ సేవలందిస్తున్న క్రమంలో గాయాలపాలై దివ్యాం గులుగా మారిన సీఆర్‌పీఎఫ్ సిబ్బందికి పారా క్రీడల ద్వారా కొత్త ఆశను కల్పించే దిశగా రెనాల్ట్ నిస్సాన్ టెక్నాలజీ అండ్ బిజినెస్ సెంటర్ ఇండియా (ఆర్ఎన్‌టిబిసిఐ) కీలక అడుగు వేసింది. జాతీయ దివ్యాంగ సాధికారత కేంద్రం (ఎన్‌సీడీఈ)లో పారా క్రీడల అవకాశాలను విస్తరించడం, దివ్యాంగ సిబ్బందికి చలన స్వేచ్ఛను పెంపొందించడం లక్ష్యంగా కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేసింది.

ఇండియా కేర్స్ ఫౌండేషన్ సహకారంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ కింద సికింద్రాబాద్‌లోని సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్‌కు 20 ప్రత్యేకంగా రూపకల్పన చేసిన మొబైల్ వీల్‌చైర్లు విరాళంగా అందజేశారు. అందులో ఐదు స్పోర్ట్స్ వీల్‌చైర్లతో పాటు వీల్‌చైర్‌కు అనుకూలంగా సౌకర్యాలు కలిగిన ప్రత్యేక బస్సు కూడా ఉంది. ప్రధానంగా సేవా సంబంధిత గాయాల అనంతరం పారా క్రీడల్లో ప్రతిభను కొనసాగిస్తున్న దివ్యాంగ జవాన్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ సౌకర్యాలను అందించారు. ఈ పరికరాల హస్తాంతరణ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్ జి.పి. సింగ్ దివ్యాంగ సిబ్బంది తరపున అధికారికంగా స్వీకరించారు. కార్యక్రమంలో నిస్సాన్ ఇంజనీరింగ్ అండ్ కాస్టింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అకిరా హంజావా, ఆర్ఎన్‌టిబిసిఐ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ, జనరల్ అడ్మినిస్ట్రేషన్ మరియు ఫిజికల్ సెక్యూరిటీ హెడ్ బిను నాయర్, సీఆర్‌పీఎఫ్‌కు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం వీల్‌చైర్ల ప్రత్యేక లక్షణాలు, కొత్తగా అందించిన బస్సులోని ప్రాప్యత సదుపాయాలపై వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిను నాయర్ మాట్లాడుతూ, "ఈ ప్రాజెక్ట్ మా సంస్థకు భావోద్వేగపూరితమైనదే కాక అత్యంత అర్థవంతమైనది. ఈ వీల్‌చైర్లు కేవలం పరికరాలు మాత్రమే కాదు%ొ% దేశం కోసం ఎంతో త్యాగం చేసిన యువజవాన్లకు కొత్త ఆశకు, రెండో అవకాశానికి ప్రతీకలు. ఈ చలనసౌకర్యాలు వారి స్వాతంత్ర్యాన్ని తిరిగి తీసుకొచ్చి, దేశానికి సేవ చేసిన గర్వాన్ని మరింత బలపరుస్తాయని మేము విశ్వసిస్తున్నాం" అని అన్నారు. సీఆర్‌పీఎఫ్ డీజీ జి.పి. సింగ్ మాట్లాడుతూ, "దివ్యాంగుల మద్దతు దిశగా ఇది మా ప్రయాణంలో మరో మైలురాయి. జాతీయ దివ్యాంగ సాధికారత కేంద్రం ద్వారా మా దివ్యాంగ స్నేహితులు కంప్యూటర్ నైపుణ్యాలు, పారా క్రీడల్లో ప్రతిభను మెరుగు పరు చుకుంటున్నారు. రెనాల్ట్ నిస్సాన్ మరియు ఇండియా కేర్స్ ఫౌండేషన్ అందించిన ఉదార సహకారంతో ప్రత్యేక బస్సు, ఆధునిక వీల్‌చైర్లు మా వనరుల్లో చేరడం గర్వకారణం. ప్రతి దివ్యాంగ్ జవాను గౌరవంతో, ఆత్మవిశ్వాసంతో ఎదగాలన్న లక్ష్యాన్ని ఇవి మరింత బలపరుస్తాయి" అని పేర్కొన్నారు. ఈ సదుపాయాల వల్ల సిబ్బంది రోజువారీ పనితీరు, కేంద్రంలోని అంతర్గత చలనశీలత, వైద్య రవాణా మెరుగుపడనుంది. దీర్ఘకాలంలో ప్రాప్యత, పునరావాస సామర్థ్యం మరింత బలోపేతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే సీఆర్‌పీఎఫ్ దివ్యాంగ సిబ్బంది వివిధ క్రీడల్లో దేశానికి గర్వకారణంగా నిలుస్తూ పారా క్రీడల్లో 67 పతకాలు సాధించారు. 2025 పారా వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో కానిస్టేబుల్ తోమన్ కుమార్ స్వర్ణ పతకం గెలుచుకోగా, మన్వేంద్ర సింగ్ రైఫిల్ షూటింగ్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో టైటిళ్లు సొంతం చేసుకున్నారు. ఇప్పుడు అందించిన ఈ ప్రత్యేక వీల్‌చైర్లు, బస్సు వంటి సదుపాయాలు జాతీయ, అంత ర్జాతీయ పోటీల్లో మరిన్ని పతకాలు సాధించేందుకు దివ్యాంగ జవాన్లకు మరింత శక్తినివ్వనున్నాయని సీఆర్‌పీఎఫ్ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఒక కిడ్నీతో మరో జీవితం

**- వేలాది ప్రాణాలను కాపాడుతున్న లివింగ్ కిడ్నీ దానం**

**- డా. సీరపాణి గోపాలుని, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, అపోలో హాస్పిటల్స్, జూబ్లీహిల్స్**

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: దేశవ్యాప్తంగా దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో, ఎండ్-స్టేజ్ కిడ్నీ ఫెయిల్యూర్ బాధితులకు లివింగ్ కిడ్నీ డొనేషన్ ప్రాణాలను కాపాడే సురక్షితమైన, శాశ్వత పరిష్కారమని ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డా. సీరపాణి గోపాలుని స్పష్టం చేశారు. అపోలో హాస్పిటల్స్, జూబ్లీహిల్స్‌లో కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన, కిడ్నీ దానం పై ఉన్న అపోహలను ప్రజలు తొలగించు కోవాల ని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం వేలాది మంది రోగులు కిడ్నీ మార్పిడి చేయించుకోలేక జీవితాంతం డయాలసిస్‌పై ఆధారపడాల్సి వస్తోందన్నారు. అవగాహన లోపం, భయాలు, అపోహలే ఇందుకు ప్రధాన కారణాలన్నారు. "ఎండ్-స్టేజ్ కిడ్నీ ఫెయిల్యూర్ బాధితులకు సాధారణ ఆరోగ్య జీవితం తిరిగి పొందడానికి కిడ్నీ మార్పిడే ఏకైక మార్గం" అని డా. సీరపాణి గోపాలుని పేర్కొన్నారు.

కిడ్నీ దానం ప్రమాదకరం కాదు: కిడ్నీ దానం చేయడం ప్రమాదకరమనే అపోహ పూర్తిగా తప్పని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. వైద్యపరమైన పరిశోధనల ప్రకారం, ఆరోగ్యవంతమైన వ్యక్తి ఒక కిడ్నీతో కూడా సాధారణ జీవితాన్ని సాగించవచ్చని, ఆయుష్షు, ఆరోగ్యంలో ఎలాంటి గణనీయమైన తేడా ఉండదని తెలిపారు. కిడ్నీ దానం చేసే ముందు దాతకు విస్తృత వైద్య పరీక్షలు నిర్వహించి, భవిష్యత్తులో ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఏర్పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటారని తెలిపారు.ఆధునిక శస్త్ర చికిత్సతో వేగవంతమైన కోలుకోవడం ప్రస్తుతం అందుబాటులో ఉన్న మినిమల్లి ఇన్వేసివ్ డోనర్ నెఫ్రెక్టమీ శస్త్ర చికిత్స వల్ల, దాత శస్త్రచికిత్స జరిగిన రోజునే నడవగలుగుతారని, 3%–%4 రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అవుతారని, 2%–%3 వారాల్లో మళ్లీ సాధారణ జీవన కార్యకలాపాలను కొనసాగించవచ్చని వైద్యులు తెలిపారు. "దీర్ఘకాలికంగా జీవనశైలిపై ఎలాంటి పెద్ద ఆంక్షలు ఉండవు" అని స్పష్టం చేశారు.

భారతదేశంలో కుటుంబ ఆధారిత దానమే విశ్వసనీయ మార్గం: భారత్‌లో కిడ్నీ మార్పిడికి కుటుంబ సభ్యుల నుంచి లభించే దానమే అత్యంత భద్రమైన, విశ్వసనీయమైన మార్గమని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం, అన్నదమ్ములు %–% అక్కాచెల్లెళ్లు పరస్పరం, భార్యాభర్తలు ఒకరికొకరు కిడ్నీ దానం చేసి ప్రాణాలు కాపాడుకున్న ఎన్నో సంఘటనలు దేశవ్యాప్తంగా నమోదవుతున్నాయి. కిడ్నీ దానం చేసిన వారు మానసిక సంతృప్తితో పాటు కుటుంబ బంధాలు మరింత బలపడినట్లు చెబుతున్నారని తెలిపారు.



యువతలోనే డయాబెటిస్, బీపీ కారణంగా కిడ్నీ వైఫల్యం: డయాబెటిస్, రక్తపోటు కారణాల వల్ల యువ వయసులోనే కిడ్నీ వైఫల్యం పెరుగుతోందని డా. సీరపాణి గోపాలుని ఆందోళన వ్యక్తం చేశారు. తొలిదశలో కిడ్నీ మార్పిడి చేయిస్తే దీర్ఘకాలిక డయాలసిస్‌తో పోల్చితే ఖర్చు తగ్గడమే కాకుండా, జీవన నాణ్యత, ఆయుష్షు కూడా గణనీయంగా పెరుగుతాయని తెలిపారు.

"కిడ్నీ దానం ఓ వైద్య ప్రక్రియ మాత్రమే కాదు%ొ% మానవత్వానికి నిదర్శనం": లివింగ్ కిడ్నీ డొనేషన్ కేవలం వైద్య ప్రక్రియ మాత్రమే కాదు%ొ% ఇది మరో వ్యక్తికి కొత్త జీవితం బహుకరించే మానవత్వానికి నిదర్శనం," అని డా. సీరపాణి గోపాలుని అన్నారు. ప్రజల్లో సరైన అవగాహన పెరిగితే వేలాది మంది డయాలసిస్ చక్రం నుంచి బయటపడి, సాధారణ జీవితానికి తిరిగి వచ్చే అవకాశం ఉందన్నారు. కిడ్నీ దానం పై భయాలు తొలగించేందుకు ప్రభుత్వం, వైద్యుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజారోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

## మేడ్చల్-మల్కాజిగిరి మాలజంగం సంఘం అధ్యక్ష పీఠం : గౌడీ అమర్నాథ్ కైవసం

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: మేడ్చల్-మల్కాజిగిరి మాలజంగం మహేశ్వర సంఘం (2025-27) నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం బాలానగర్‌లోని రాజు కలనీ జిహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్‌లో ఉత్తేజభరిత వాతావరణంలో జరిగాయి. సార్వత్రిక ఎన్నికలను తలపించేలా పెద్ద సంఖ్యలో సంఘం సభ్యులు తరలిరావడంతో పోలింగ్ కేంద్రం సందడిగా మారింది. ఈ ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర మాలజంగం మహేశ్వర సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బాల సిద్దయ్య, అడ్వైసర్ పురం శివశంకర్, ప్రధాన కార్యదర్శి తాలూకా రాజశేఖర్ పర్యవేక్షణలో రాష్ట్ర అధ్యక్షుడు పర్స శ్యామ్ రావు ప్రధాని ఎన్నిక అధికారిగా వ్యవహరించారు. హోరాహోరీ పోరు, 56 ఓట్ల తేడాతో విజయం సంఘంలో మొత్తం 480 కుటుంబ ఓట్లు ఉండగా, 321 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవుల కోసం మొత్తం రెండు ప్యానెళ్ల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. ఈ పోరులో బాలానగర్ నివాసి గౌడీ అమర్నాథ్ నేతృత్వంలోని ప్యానెల్ విజయం సాధించింది. అమర్నాథ్ తన సమీప ప్రత్యర్థి అయిన బొబ్బిలి రమేష్ పై 56 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా మాదరి రవి శేఖర్ 164 ఓట్లతో గెలుపొందారు. అనంతరం ఎన్నికల అధికారి గౌడీ అమర్నాథ్‌తో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సంఘం అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయించారు.

సభ్యుల సంక్షేమమే లక్ష్యం: గౌడీ అమర్నాథ్ ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గౌడీ అమర్నాథ్ మాట్లాడుతూ...




ఎన్నికలలో పాల్గొని తనను బలపరిచిన ప్రతి ఒక్క సభ్యునికి ధన్యవాదాలు తెలిపారు. సంఘం సభ్యుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభ్యుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

అలాగే, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. మాలజంగం మహేశ్వర సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు అందరి సహకారం అవసరమని అమర్నాథ్ ఈ సందర్భంగా కోరారు.

# ముదిరాజ్ చరిత్రలో కొత్త అధ్యాయం

## - దుబాయ్‌లో మొట్టమొదటి అంతర్జాతీయ మహాసభ - ప్రపంచవ్యాప్త ముదిరాజ్ సమాజానికి ఆహ్వానం

IMF
INTERNATIONAL MUDIRAJ FORUM

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న ముదిరాజ్ సమాజాన్ని ఒక అంతర్జాతీయ వేదికపైకి తీసుకువస్తూ, అంతర్జాతీయ ముదిరాజ్ ఫోరం తన తొలి ప్రపంచ ముదిరాజ్ మహాసభను ప్రకటించింది. ఈ కార్యక్రమం శనివారం దుబాయ్‌లో అధికారిక టేకాఫ్ సమ్మిట్ పేరుతో నిర్వహించబడనుంది. ఈ మహాసభలో రాజ్యాంగం, పాలనా వ్యవస్థ, గ్లోబల్ బైలాస్, అలాగే సంస్థ యొక్క అధికారిక గుర్తింపు, లోగో, భవిష్యత్ దిశా నిర్దేశం అధికారికంగా ఆవిష్కరించబడతాయి. ప్రపంచస్థాయి దృక్పథంతో ముదిరాజ్ సమాజం స్వీయ శక్తి, నాయకత్వ వికాసం, సమిష్టి అభివృద్ధి దిశగా ముందడు గు వేయడంలో ముఖ్య భూమిక పోషించనుంది. ప్రపంచ అనుసంధానం, బహుళ సాంస్కృతిక వాతావరణం, అంతర్జాతీయ గుర్తింపు కలిగిన నగరం దుబాయ్, ఈ తొలి అంతర్జాతీయ మహాసభకు ఆతిథ్యం ఇస్తోంది. అమెరికా, యూరప్, ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, ఆసియా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో నివసిస్తున్న ముదిరాజ్ కుటుంబాలు, వృత్తిపరులు, వ్యాపారవేత్తలు, యువత, మేధావులు, ఉద్యోగులు ఈ విశిష్ట గ్లోబల్ సమావేశానికి హాజరుకావాలని కోరుతోంది. ఈ సమ్మిట్ కేవలం సమావేశం మాత్రమే కాదు, ప్రపంచ ముదిరాజ్ సమాజం కలిసి కొత్త దిశగా ప్రయాణం ప్రారంభించే చారిత్రాత్మక ఘట్టం. సమాజ అభివృద్ధి, ఐక్యత, స్వాభిమానాన్ని అంతర్జాతీయ వేదికపై నిలబెట్టే కొత్త అధ్యాయం ఇది. అధికారిక టేకాఫ్ సమ్మిట్‌కు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. పాల్గొనదలచిన వారు క్రింది లింక్ ద్వారా తమ వివరాలతో పాటు చిన్న రాత సమర్పించి రిజిస్టర్ కావచ్చు. అంతర్జాతీయ స్థాయి హాజరు ఉండే అవకాశం ఉన్నందున ముందస్తుగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచిస్తున్నారు

# పేదలకు 'సురభి వారధి ఫౌండేషన్' -నిత్యావసర సరుకులు వితరణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరికి చెందిన 'సురభి వారధి ఫౌండేషన్' ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో
రూ 10 వేల విలువైన నిత్యావసర సరుకు లను శనివారం సాయంత్రం తన నివాసంలో పేద దివ్యంగులకు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, అమెరికాలో స్థిరపడిన చిల్లర వెంకటేశ్వర్లు కుమార్తె హైదరాబాద్ కు చెందిన వాణి చిల్లర 5 గురు దివ్యాంగ కుటుంబాలకు కిరాణా సరు కుల పంపిణీకి తమ సంస్థకు ఆర్థిక సహాయం అందజేశారని చెప్పారు. వారు అందజేసిన డబ్బులతో పేద దివ్యాంగులకు అవసర మైన కిరాణా సరుకులను 'సురభి వారధి ఫౌండేషన్' తరుపున పంపిణీ చేశామని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబానికి దాదా పు 25 రకాల కిరాణా సరుకులు ఒక్కొక్కరికి రూ 2000 వంతున మొత్తం ఐదుగురికి (10,000) విలువగల బియ్యం 10 కిలోలు, కందిపప్పు, టెమరిండ్, వీట్ రవ్వ, ఉప్మా రవ్వ, పోహా, వీట్ ఫ్లోర్, చక్కెర, ఉప్పు, ఆయిల్, సర్ఫ్, రిన్, విమ్, సబ్బులు, పల్లి, మిర్చి పౌడర్, పసుపు పౌడర్, ధనియాల పౌడర్, పుట్నాల్, ఎర్ర మిరపకాయ మరియు టీ పొడి తదితర కిరాణా సరుకులు పంపిణీ చేశామని, ఈ కార్యక్రమ




నిర్వహణలో సహక రించిన దివ్య, చైతన్య, సందీప్ లకు డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురభి వారధి ఫౌండేషన్ ప్రతినిధి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీజీ డాక్టర్స్‌కు న్యాయం చేయాలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కాళోజీ హెల్త్ యూనివర్సిటీ పీజీ డాక్టర్స్( ప్రభుత్వ ప్రయివేట్ కాలేజీలు) ధర్నా చౌక్ ( ఇందిరా పార్క్) వద్ద ప్రెస్ మీట్ నిర్వహించారు. యూనివర్సిటీ నిర్వహించిన పరీక్షల్లో అధిక సంఖ్యలో స్టూడెంట్స్ ను ఫెయిల్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 10మార్క్స్ లోపు విద్యార్థులు ఫెయిల్ అయ్యారని రీవాల్యూయేషన్ లేదా 8 నుండి 10 గ్రేస్ మార్క్స్ కలపాలని సూ చించారు. డాక్టర్ దుర్గం వెంకటేష్ కుమార్ డాక్టర్ శ్రీనివాస్ గుప్త డాక్టర్. ముకరంజం తదితరులు ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు.

### పుస్తకం...లైబ్రరీల ప్రాముఖ్యతపై కవి సమ్మేళనం...!!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఈనెల 15న ఉదయం 10గం.– 1 గం. వరకు కవి సమ్మేళనం కామన్ డయాస్ సంస్థ నిర్వహిస్తుంది పుస్తకం..లైబ్రరీల విశిష్టత పై ఈ కార్యక్రమం ఉంటుంది. పాల్గొన్నవారికి తంగళ్ళపల్లి రచన– నీ స్నేహం కోసం కథల పుస్తకం అందజే యబడుతుంది. గ్రం ధాలయ ఉద్యమకారుడు డా. కోదాటి నారాయణ రావు 112వ జయంతిని పురస్కరించుకుని ఈ కార్య క్రమాన్ని చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీ లో నిర్వహిస్తున్నారు. ముందుగానే కవులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి. 8790874028 తంగెల్లపల్లి కనకా చారి కి ఫోన్ చేయాలని నిర్వాహకులు తంగళ్ళపల్లి ఓ ప్రకటనలో తెలిపారు




భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి సీనియర్ నేత పిట్టల శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల నాగరాజు,ఆశ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. –మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం మల్కాజిగిరి చింతలబస్తీలోని అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘం నేతలు వివిధ పార్టీల నాయకులు ఉపేందర్, జోగు శ్రీనివాస్, వగ్గు చంద్రశేఖర్ రావు , కరణం గోపి తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. –మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :

# 'సాయిఈశ్వర చారి' కి ఘన నివాళి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బిసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ ఆత్మబలిదానం చేసు కున్న 'సాయి ఈశ్వర చారి' కి బహుజన కులాల చైతన్య వేదిక నాయకులు శనివారం ఘననివాళి అర్పించారు. బహుజన కులాల చైతన్య వేదిక వ్యవస్థాపకులు వగ్గు చంద్రశేఖ ర్ రావు ఆధ్వర్యంలో మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్ బాగ్ చౌరస్తాలో ఘనంగా నివాళులర్పించా రు. అదే విధంగా అంబేద్కర్ 69 వ వర్ధంతి పురస్కరించుకుని ఆయన విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు పూలపల్లి సుందర్ యాదవ్, కరణం గోపి, జీడి నవీన్ గౌడ్, ఉడుత నవీన్, అప్పాల శ్రీనివాస్, కాసర్ల నాగరాజు, జోగు శ్రీనివాస్, పిట్టల భాస్కర్, గుంటి భీమ్ రాజ్, శ్రీకాంత్ యాదవ్, చుక్క సుధాకర్ పటేల్, లక్ష్మణ్, ఈశ్వర్, బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ పోరాటం స్ఫూర్తిదాయకం: తుమ్మల వెంకటేష్ యాదవ్






మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పోరాటం స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు తుమ్మల వెంకటేష్ యాదవ్ అన్నారు. శనివారం భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా గౌతం నగర్ డివిజన్ పరిధిలోని మీర్జాలగూడ, ఇందిరా నెహ్రూ నగర్, జయగిరి లక్ష్మీన రసిం హస్వామి నగర్, మల్లికార్జున నగర్, న్యూ వెంకటేశ్వర నగర్ లోని అంబేద్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్, సీనియర్ నాయకులు సిరిగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం మౌలాలి కస్తూరీబానగర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, బీఆర్ ఎస్ గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భాగ్యానంద్ రావు, ఉస్మాన్, బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, జోగు శ్రీనివాస్, ఇబ్రహీం, ఎం ఖుద్దూస్, గౌలీకర్ శైలేందర్, బాలస్వామి, దుర్గేష్, సిలుముల కృష్ణ, సిలుముల కిరణ్, ప్రవీణ్ గౌడ్, కాశప్ప, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



### కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల ప్రజా వంచక పాలనపై

# భారతీయ జనతా పార్టీ మహాధర్నా

- మహిళలు, విద్యార్థులు, యువత , రైతులకు, ఉద్యమకారులకు, జర్నలిస్టులకు అన్ని వర్గాల ప్రజలకు మొండిచేయి చూపిస్తున్న హస్తం సర్కార్
- కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం, ఇచ్చిన హామీలు మరిచిపోయారు
- పాలన గాలికి వదిలేశారు, సామాన్యుడిని రోడ్డుపైకి తీసుకొచ్చారు
- రాష్ట్రాభివృద్ధి పాతాళానికి తొక్కేస్తున్నారు





హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల ప్రజా వంచక పాలనపై నిరసనగా ఇందిరాపార్క్, ధర్నాచౌక్ వద్ద నిర్వహించిన మహాధర్నా కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరయ్యారు రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి ఆధ్వర్యంలో తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు, చేరుకున్న నాయకులు, కార్యకర్తలతో బయలుదేరి వెళ్ళి మహాధర్నాలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ66 మోసాలతో గెలిచిన కాంగ్రెస్ పాలనలో అభివృధి శూన్యమని,ఇచ్చిన హామీలు మరిచి, పాలన గాలికి వదిలేసి, సామాన్యుడిని రోడ్డుపైకి తీసుకొచ్చి, రాష్ట్రాభివృద్ధి పాతాళానికి తొక్కేస్తున్నారన్నారు, హైడ్రా పేరుతో భయభ్రాంతులకు గురి చేసి,డబ్బులు వసులు చేస్తున్నారనీ, హెచ్.సి.యు ల్యాండ్స్ కబ్జాకు ప్రభుత్వమే ప్రయత్నించడం దారణమన్నారు, తెలంగాణ అమర వీరుల కుటుంబాలకు ?25 వేల పింఛను, తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యుల్లో ప్రభుత్వ ఉద్యోగం ఒక్కరికైన ఇచ్చారా, ఉద్యమకారులపై కేసులు ఎత్తివేసి, 250 గజాల ఇళ్ల స్థలం పంపిణీ చేస్తామన్నారు ఒక్కరికైనా ఇచ్చారా అని ప్రశ్నించారు,ఆడపిల్లల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం, 2500 ఎక్కడా అని నిలదీశారు, రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి 15000, వ్యవసాయ కూలీలకు 12000 ఇచ్చారా, ఆటో డ్రైవర్కు, 12000 సాయం,.ఇళ్లు లేనివారికి ఇంటి స్థలం మరియు 5 లక్షలు ఇచ్చారా,విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డ్ , 18 ఏళ్లు పైబడిన ప్రతి విద్యార్థినీకి స్కూటీ, నిరుద్యోగుల కోసం 10 లక్షలు వడ్డీ లేని రుణం, నెలకు రూ. 4 వేల నిరుద్యోగ భృతి, ప్రతి జిల్లాకు రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్స్ ,బస్తీ పబ్లిక్ స్కూల్స్,.4 ట్రిపుల్ ఐటీ లు, రూ.2 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ వీటిలో ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, దివ్యాంగుల పెన్షన్ రూ. 6000 ,ఆసరా పెన్షన్లు 4000 పెంచుతామన్నారు. అంగన్వాడీ టీచర్లకు నెలకు రూ. 18 వేల వేతనం, 50 ఏళ్లు పైబడిన జానపద కళాకారులకు రూ. 3 వేల పెన్షన్, మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ. 5 లక్షలు, రాష్ట్ర వ్యాప్తంగా ఆస్తి పన్ను, ఇంటి పన్ను పై ఉన్న బకాయిలు రద్దు చేస్తామన్నారు, కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారని, 46 జీవో అమలుచేసి ఉన్న 23 శాతం పోయి 17 శాతానికి వచ్చేలా చేసి బీసీ లకు అన్యాయం చేస్తున్నారనీ అన్నారు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం గత పదేళ్ల గా కృషి చేస్తుంది కేంద్ర ప్రభుత్వం, మన ప్రధాని మోదీ నీ కొనియాడారు, ఎన్నో రకాలుగా రాష్ట్రంలో ఏ ప్రభుత్వమున్న తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తూనే ఉందన్నారు, రాబోయే తరాల భవిషత్తు కోసం ఒక్క అవకాశం బీజేపీ కి ఇవ్వాలన్నారు, రాబోయే ఎంపిటిసి, జెడ్పీటీసీ, జిహెచ్ఎంసి, అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత కాంగ్రెస్, ఉనికి కోల్పోయిన బి.ఆర్.ఎస్ పార్టీలను పక్కకు పెట్టీ బీజేపీనీ గెలిపించాలని కోరారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు,వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా కెన్నెడీ హై ద గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి కెన్నడీ హై ద గ్లోబల్ స్కూలులో ఆదివారం సాయంత్రం 21వ వార్షికోత్సవ వేడుకలు (పర్వాజ్) ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో శిశు వైద్య నిపుణులు డాక్టర్. వి.కేదార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కెన్నడీ గ్లోబల్ స్కూల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ బి. సుబ్బారెడ్డి, కెన్నడీ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్. సుబ్బారెడ్డి, కెన్నడీ రెసిడెన్సియల్ స్కూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డా. బి. సుధాకర్ రావు, కెన్నడీ హై ద గ్లోబల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్, కమాండర్ ఎన్. కృష్ణాకర్ రెడ్డి కెన్నడీ హై ద గ్లోబల్ స్కూల్, ఎకడమిక్ డైరెక్టర్, సీనియర్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి భట్ జ్యోతి ప్రజ్వలన చేసి వేదికను అలంకరించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్, కమాండర్ యన్. కృపాకర్ రెడ్డి ప్రసంగిస్తూ అమాయకత్వంతో కల్మషం లేకుండా ముద్దుగా మాట్లాడే ఈ చిన్నారులు రేపు దేశ భవిష్యత్తుని నిర్ణయించే భావి భారత నిర్మాతలని, చిన్నతనం నుండే వారు ప్రతి క్షణాన్ని ఉల్లాసభరితంగా, ఆలోచ నాత్మకంగా, సహృదయ తతో పెరిగే చక్కటి వాతావరణాన్ని సమకూర్చే బాధ్యత తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులపై ఆధా రపడి ఉందని అన్నారు. పాఠశాల ఎకడమిక్ డైరెక్టర్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీ భట్ వార్షిక నివేదికను సమర్పించి, పాఠశాల నిర్వహణా పద్ధతులు వివరించారు. ఉత్తమ ఉపాధ్యాయ బృంద సహకారంతో అత్యుత్తమ ఫలితాలు సాధించామనీ, విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీస్తూ ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి తమవంతు కృషి చేస్తున్నామన్నారు. చదువుతో పాటు క్రీడలు, సాంకేతిక విద్య యందు కూడా ఎక్కువ కృషి చేస్తున్నామనీ, తల్లిదండ్రులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ తగినంత సమయాన్ని పిల్లలకు కేటాయించినట్లయితే వారు టెలివిజన్, ఫోన్ల వైపు ఆకర్షింపబడరనీ, మంచి పుస్తకాలు చదివే అలవాటు తప్పని సరిగా చేయాలనీ, కష్టసు ఖాలను తట్టుకునే ఆత్మస్థైర్యాన్ని ఇవ్వాలని తెలియజేశారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన డా. వి. కేదార్ తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లా డుతూ ముచ్చట గొల్పుతున్న ఈ పసికూనలకు ఈ వయస్సు నుండే వ్యాయామం చేయడం, మంచి ఆహారపు అలవాట్లను నేర్చుకోవ డం, వాటి పట్ల ఒక అవగాహన కలిగించి, ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించి, నైతిక విలువలను పెంపొందింపచేసే బాధ్యత తల్లిదం డ్రులపైన కూడా ఉందనీ చెప్పారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులకు విలువైన బహుమతులు అందజేసి అభినందించారు. పర్వాజ్ అనే భావనతో సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.




### టిఎన్‌జివోస్ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో డా. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం నాంపల్లి గృహకల్పలోని టిఎన్‌జివోస్ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టిఎన్‌జివోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డా. బి.ఆర్.అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు,ఆయన పోషించిన పాత్ర ఎంతో కీలకమైనదని ఆయన చెప్పారు. పీడిత ప్రజల హక్కులకోసం,అణగారిన వర్గాల ఆత్మ గౌరవంకోసం ఆయన జీవితాంతం పోరాటం చేసిన గొప్ప మహానుభావుడని ఆయన శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్, కార్యదర్శి కురాడి శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,ఖాలీద్ అహ్మద్,ముఖీమ్ ఖురేషి,నాల్గవ తరగతి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాస్య నాయక్,ఖాదర్ బిన్ హాసన్,ఈ.ఎన్.టి. ప్రతినిధి తూంకుంట రాజు,సత్యనారాయణ, జిల్లా ఏ.పి.ఆర్.ఓ. ప్రతినిధి మహ్మద్ వహీద్‌తోపాటు వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొని, అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

### చిలకమర్తి స్వీయచరిత్ర ఆంగ్లానువాదం పుస్తకావిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 7 : ప్రముఖ రచయిత పెరుమాళ్ళ శ్రీనివాస్ చక్రవర్తి రచించిన కళాప్రపూర్ణ చిలకమర్తి లక్ష్మీనరసింహం స్వీయచరిత్ర ఆంగ్లానువాదం పుస్తకావిష్కరణ సభ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి సమావేశ మందిరంలో నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పూర్వ ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ ఎల్ వి సుబ్రహ్మణ్యం పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజికంగా వెనుకబడిన వర్గాల కోసం ఆయన ప్రత్యేక పాఠశాలను స్థాపించి, 13 సంవత్సరాలు నడిపారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చిలకమర్తి లక్ష్మీనరసింహం జీవిత చరిత్ర భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రముఖ సాహితీవేత్త డా. వోలేటి పార్వతీశం అధ్యక్షత వహించిన కార్యక్రమంలో నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా పాలకవర్గ సభ్యులు జి. వల్లీశ్వర్, రిటైర్డ్ ప్రొఫెసర్ డా. వెన్నెలకంటి ప్రకాశం, చిలకమర్తి ఫౌండేషన్ కార్యదర్శి పెరుమాళ్ళ రఘునాథ్ , కిన్నెర కార్యదర్శి మద్దాళి రఘురామ్ తదితరు పాల్గొన్నారు.

### ఈశ్వరచారికి శేరిలింగంపల్లి విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం నివాళులు




చందానగర్,మేజర్ న్యూస్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ ఆత్మ బలిదానం చేసుకున్న ఈశ్వరచారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ శేరిలింగంపల్లి విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం నాయకులు ఈశ్వర చారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి స్వర్ణకార సంఘం తరపున మార్కెట్ బంద్ పాటించారు. అనంతరం భెల్ సర్కిల్ నుంచి ఓల్డ్ శేరిలింగంపల్లి సర్కిల్ లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మారోజు ప్రభాకర్ చారి, గౌరవ అధ్యక్షుడు అంబిడి రఘు చారి, ప్రధాన కార్యదర్శి పవిత్ర ఆంజనేయులు చారి, కోశాధికారి పి.శ్రీధర్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు వలబోజు రవి చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, స్వర్ణకార సంఘం నాయకులు, కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# పండగ సాయన్నను బీసీలు ఆదర్శంగా తీసుకోవాలి

● బీసీల చైతన్యం కోసం పనిచేసిన పండుగ సాయన్న ● మహనీయుల చరిత్రను తెలుసుకోవాలి ● బీసీ రిజర్వేషన్లు సాధించేంతవరకు "మాస్" పోరాటం ● మన ఆలోచన సాధన సమితి (మాస్) అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు




హైదరాబాద్, మేజర్ న్యూస్: భావి తరాల భవిష్యత్తు కోసం, బీసీల చైతన్యమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి (మాస్) ని ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు అన్నారు. ఆదివారం టీఎన్జీవో భవన్ లో ర్పాటు చేసిన పండుగ సాయన్న వర్ధంతి కార్యక్రమంలో మాస్ రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులాలలోని మహనీయుల జయంతి వర్ధంతి లు వారి సొంత గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని. మరుగున పడ్డ ఎందరో మహావీరులు పోరాటయోధుల చరిత్రలు వెలికి తీసి భావితరాలకు అందించాలి అనే ఉద్దేశంతోనే మన ఆలోచన సాధన సమితి ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు అందులో భాగంగానే మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో పండుగ సాయన్న వర్ధంతి నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు, మహబూబ్నగర్ లో ఉన్న పండుగ సాయన్న సమాధిని సందర్శించి నివాళులు అర్పించడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కుల సంఘాలు, విద్యావేత్తలు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు కలుపుకొని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు పండుగ సాయన్న ఆ కాలంలోనే పేదల ఆకలి తీర్చి బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచాడని ఆ పోరాటంలోనే పెత్తందార్ల చేతిలో అసులు బాసాడని ఆయన చేసిన పోరాటం పాలమూరు గడ్డ మరువకూడదని ఆయన సందేశాన్ని భావితరాలకు అందించాలని తన ఉద్దేశమని వెల్లడించారు ప్రశ్న ఎప్పుడు ప్రశ్నగానే ఉండకూడదని ప్రశ్నిస్తేనే సమాజంలో పరివర్తన సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు క్యాతురు విద్యాసాగర్, బిసి జేఏసీ నాయకులు బెక్కం జనార్ధన్, ప్రొఫెసర్ భూమయ్య, బిసి సంఘం నాయకులు మున్నూరు రాజు, పండుగసాయన సేవ సమితి అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్ మాస్ గౌరవ అధ్యక్షులు గడ్డం నర్సింహా గౌడ్, పూస నర్సింహా గౌడ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్ బీసీ సమాజ్ నాయకులు శ్రీనివాస్ సాగర్ సారంగి లక్ష్మీనారాయణ, మహిళ నాయకురాలు సరోజ, మాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోద మల్లికార్జున్ గౌడ్, ప్రచార కార్యదర్శి పెద్దపురా బ్రహ్మయ్యా రజక, అధికార ప్రతినిధి మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి సదా శివుడు, శ్రీకాంత్ గంగపుత్ర, హేమంత్, లక్ష్మణ్ గౌడ్, అంజన్న యాదవ్, నీలి వెంకట్ కిషోర్, పండుగ రామరాజు, ప్రభాకర్ అరెకటిక, వివిధ కుల సంఘాల నాయకులు మహిళలు, విద్యావేత్తలు, మేధావులు మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగింది పాల్గొన్నారు.

# అశోక్ మెమోరియల్ చాణక్య హై స్కూల్‌కు బంగారు వెండి పతకాల పంట




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: అశోక్ మెమోరియల్ ఛాణక్య హై స్కూల్ విద్యార్థులు ఇటీవల జరిగిన ఇంటర్ స్కూల్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభను ప్రదర్శించి మొత్తం 6 బంగారు, 5 వెండి, 4 కాంస్య పతకాలు సాధించి పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ పోటీలను మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాస్టర్ ఉదయ్ సార్ సమర్థవంతంగా నిర్వహించారు.అంతర్జాతీయ క్రీడాకారుడు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ మరియు బంగారు పతక విజేత అయిన మాస్టర్ ఏ. నాగరాజు శిక్షణలో ఉన్న విద్యార్థులు ఈ విజయాలు సాధించడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వనజా అల్వాల విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఆదరించండి అభివృద్ధికి కృషి చేస్తా

-సర్పంచ్ అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 7) ః ముడిమ్యాల గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ముడిమ్యాల గ్రామంలో ప్రచారం నిర్వహించి బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామ ప్రజలు తనను ఆదరించి దీవిస్తే గ్రామాభివృద్ధి కోసం ఆహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. ముడిమ్యాల గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్, వీధి లైట్లు, నీటి సమస్యలు తదితర మౌలిక సధుపాయాలు కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికి అందేలా చూస్తానన్నారు. గ్రామస్తులు ఆదరించి తనను గెలిపించాలని వేడుకున్నారు. మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి దీవించాలని కోరారు. ప్రచారంలో ముడిమ్యాల సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# 'బ్రహ్మాండం' సంహిత కూచిపూడి రంగప్రవేశం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 7: సత్యభామ ప్రవేశదరువు ప్రదర్శించి అరంగేట్రంలోనే అబ్బురపరచింది సంహిత బ్రహ్మాండం. లాస్యంగ కూచిపూడి స్కూల్, సైనిక్ పురి ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నృత్య రత్న రోహిణి కందాల శిష్యురాలు సంహిత బ్రహ్మాండం కూచిపూడి రంగ ప్రవేశం కనుల పండువగా జరిగింది. మంగళంపల్లి బాలమురళి కృష్ణ సుస్వర పరచిన "సకల గణాధిప"తో తన నృత్యాన్ని ప్రారంభించిన సంహిత అన్ని అంశాలలోనూ ఎంతో పరిణత చూపించి తన నాట్య ప్రతిభను చాటుకుంది. విమాన పైలట్ శిక్షణ పొందుతున్న సంహిత ఇప్పటికే నాట్యంలో వివిధ వేదికలపై 70 పైగా ప్రదర్శనలు చేసిన అనుభవాన్నీ నృత్య కళా నైపుణ్యాన్ని తన అరంగేట్రంలో చూపించి హర్షధ్వానాలు అందుకుంది. మోహన రాగం ఆది తాళంలో కృష్ణ జనన శబ్దం అంశంలో చక్కటి హావభావ హస్త గ్రీవాభినయ ప్రదర్శనతో ఆకట్టుకుంది. ముత్తుస్వామి దీక్షితార్ రూపొందించిన కాంజదళాయటాక్షి, ఉమా మహేశ్వర పాత్రుడు రూపొందించిన షణ్ముఖ తరంగం అంశాలు కళ్ళను కట్టిపడేశాయి. రాగమాలికలో వనమామలై వరదాచారి జావళి, చివరగా పరాస్ రాగంలో తిల్లానాతో సంహిత తన అరంగేట్రం ఘనంగా ముగించింది. నాట్య గురు రోహిణి కందాల నట్టువాంగం, మంథా శ్రీనివాస్ గళం సంహిత రంగ ప్రవేశానికి సంపూర్ణత చేకూర్చాయి. సిరిపల్లి నాగేశ్వరరావు మృదంగం, కె. అనిల్ కుమార్ వయోలిన్, ఉమా వెంకటేశ్వర్లు వేణువు, డాక్టర్ ఆర్. శ్రీకాంత్ స్పెషల్ ఎఫెక్ట్స్ తో సంగీత వాయిద్య సహకారం అందించి రక్తి కట్టించారు. బసవరాజు రంగోద్దీపనం, రావుల సురేష్ ఆహార్యం సంహిత రంగ ప్రవేశానికి అదనపు ఆకర్షణను అందించాయి. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో కేంద్ర సంగీత నాటక అకాడమి అవార్డు గ్రహీతలు డాక్టర్ భాగవతుల సేతురామ్, డాక్టర్ కళాకృష్ణ, కళ పత్రిక సంపాదకులు డాక్టర్ మహ్మద్ రఫీ, తెలుగు యూనివర్సిటీ డీన్ డాక్టర్ వనజా ఉదయ్, నాట్య గురువులు డాక్టర్ యశోద ఠాకూర్, డాక్టర్ పి. రమాదేవి పాల్గొని సంహితకు ఆశీస్సులు అందించారు. రోహిణి కందాల లాంటి



మంచి నాట్య గురువును ఎంపిక చేసుకుంటే చక్కగా రాణిస్తారని, ఇందుకు సంహిత చక్కటి ఉదాహరణ అని వక్తలు అభినందించారు. సంహిత అద్భుత నాట్య ప్రతిభ ప్రదర్శించిందని, భవిష్యత్ లో మంచి నర్తకి అయ్యే సలక్షణాలు ఉన్నాయని, నాట్యాన్ని కొనసాగించాలంటూ వక్తలు సూచించారు. నాట్య గురు రోహిణి కందాలను సాంప్రదాయ బద్ధంగా సత్కరించి గురుపూజ చేసి సంహిత తన గురుభక్తిని చాటుకుంది. సుధామాల కీర్తనారెడ్డి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. బ్రహ్మాండం పార్థసారధి, ఉదయదుర్గ ఆశీస్సులు అందించగా, సంహిత తలిదండ్రులు లక్ష్మీ లావణ్య, శరత్ చంద్ర బ్రహ్మాండం పర్యవేక్షించారు.

# ఫీడ్ 4 నీడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెహెందీ పోటీలు




గండిపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 07 ) బండ్లగూడ సర్కిల్ సన్ సిటీ ఐబీఎం మాల్ లో ఆదివారం ఫీడ్ 4 నీడి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ మహిళలకు మెహిందీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో మహిళలు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. మెహిందీ పోటీలో మొదటి బహుమతి గా గెలుపొందిన బుష్రా ఫాతిమా కు 5000 నగదును, రెండో బహుమతి 2000 నగదును అందుకున్న సయ్యద షాహిస్తా, మూడో బహుమతి 1000రూపాయల నగదును అందుకున్న యాస్మిన్ బేగం, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలలోని సృజనాత్మకమైన కలను వెలికితీయడానికి మెహిందీ పోటీలను నిర్వహించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫీడ్ 4నీడీ ఫౌండేషన్ డైరెక్టర్ మొహమ్మద్ దస్తగిరి, సనా కార్టూన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ ఫేస్‌బుక్ డి-మార్ట్ ప్రకటనలతో సైబర్ మోసం-వృద్ధుడి ఖాతానుంచి రూ.1,09,610 మాయం

## సైబర్ మోసగాళ్ళపట్ల అప్రమత్తంగా ఉండాలి-నగర సైబర్ క్రైమ్ డి.సి.పి. దార కవిత



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగరంలో సైబర్ మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్స్ డి.సి.పి. దార కవిత హెచ్చరిస్తున్నారు. ఇటీవల ఫేస్‌బుక్‌లో కపిపించిన నకిలీ డి-మార్ట్ ఆఫర్ ప్రకటనలను నమ్మి,హబ్సీగూడకు చెందిన 75 ఏళ్ళ వృద్దుడు రూ.1,09,610లు కోల్పోయిన సంఘటన తమ దృష్టికి వచ్చిందని ఆమె తెలిపారు. మోసానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బాధితుడు ఫేస్‌బుక్‌లో రూ.208 కే విలువైన కిరాణా వస్తువులపై డి-మార్ట్ అందిస్తున్నట్లు ప్రచురించిన నకిలీ ప్రకటనను చూసి,ఆ ఆఫర్‌ను పొందడంకోసం బాధితుడు నకిలీ ప్రకటనవైపు మొగ్గుచూపి,నిండా మోసపోయినట్లు ఆమె తెలిపారు. ఇలాంటి మోసాలకు ఏవరుకూడా గురికావద్దని, ఈక్రింది జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. అవాస్తవ ఆఫర్లపట్ల అప్రమత్తంగా ఉండాలని,ఫేస్‌బుక్ లేదా ఇతర సోషల్ మీడియా ఫ్లాట్ ఫారమ్‌లలో సర్క్యూలేట్ అవుతున్న అతి తక్కువ ధరలకు సంబంధించిన ఆఫర్లను ఏమాత్రం నమ్మవద్దన్నారు. లింక్‌లు,ఏ.పి.కె.ఫైల్స్ ద్వారా తెలియని వ్యక్తులు పంపే అనుమానస్పద లింక్‌లు,ఆర్డర కన్ఫర్మేషన్,చెల్లింపు పేరుతో వాట్సాప్‌ద్వారా పంపే ఏపికే ఫైల్‌లు ఏట్టి పరిస్థితుల్లోను ఇన్‌స్టాల్ చేయవద్దన్నారు.అవి మీ ఫోన్‌ను హ్యాకర్ల నియంత్రణలోకి వెళ్ళేందుకు తగిన అవకాశం కల్పించినట్లు అవుతుందన్నారు. డి-మార్ట్ వంటి విశ్వసనీయ సంస్థల ఆఫర్ల ను వారి అధికారిక వెబ్‌సైట్‌లను లేదా యాప్ లద్వారా మాత్రమే ధృవీకరించుకో వాలని, వ్యక్తిగత వివరాలు ఫోన్,వాట్సాప్ లేదా మెసెజ్‌లద్వారా ఏవరికి మీ కార్డు వివరాలు,ఓ.టి.పి.లు లేదా పాస్ వర్డ్‌లను పంచుకోవద్దన్నారు. సైబర్ మోసానికి గురిఅయినవారు వెంటనే మీ కార్డులను, బ్లాక్ చేసి,బ్యాంకుకు తగిన సమాచారం తెలియజేయాలని,అంతేగాక వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెం.1930కి కాల్‌చేసి,తగిన ఫిర్యాదు చేయాలన్నారు. అత్యవసర సంప్రదింపులకోసం సైబర్ మోసాలకు సంబంధించిన అత్యవసర పరిస్థితుల్లో దయచేసి ఫోన్ 8712665171కు కాల్ చేయాలని,లేదా వాట్సాప్ చేయాలని నగర సైబర్ క్రైమ్ డి.సి.పి. దార కవిత ప్రజలను కోరారు.